# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 22 జూలై 2024 | సంపుటి: 17 | సంచిక: 79 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు


Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్న జో బైడెన్

### కమలా హ్యారిస్ పోటీ చేయాలని సూచన!

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రస్తుత దేశ అధ్యక్షుడు డెమొక్రాట్స్ పార్టీ అభ్యర్థి జో బైడెన్ శనివారం ప్రకటించారు. పార్టీ మేలు కోసం, దేశ హితం కోసం తాను ఎన్నికల్లో పోటీ చేయడం లేదని బైడెన్ ట్విట్టర్ ఎక్స్ లో పోస్టు చేశారు. 81 ఏళ్ల వయసు గల బైడెన్ కు సొంత పార్టీ నుంచే గత కొన్ని రోజులుగా తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. బైడెన్ సన్నిహితులలో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, హాలీవుడ్ నటుడు జార్జ్ క్లూనీ సైతం బైడెన్ ఎన్నికల్లో పోటీ చేయడం సరికాదని.. ఇటీవలే విమర్శలు చేశారు. అమెరికాలో ప్రెసిడెంట్ ఎన్నికలు నవంబర్ 5న జరుగనున్నాయి. అయితే ఎన్నికలకు నాలుగు నెలల ముందు బైడెన్ ఎన్నికల నుంచి తప్పుకునేందుకు గల కారణాలను గమనిస్తే.. గత నెల రోజులుగా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆయన మాటలు తడబడడం.. మతిమరుపు లక్షణాలు కనిపించడంతో బైడెన్ కు చెందిన డెమోక్రాట్స్ పార్టీ నాయకులే ఆయన ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని

మిగతా 12లో..



## కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ కలకలం

### వైరస్ సోకిన 14 ఏళ్ల బాలుడు గుండెపోటుతో మృతి

### కేంద్రం అప్రమత్తం.. కేరళకు వైద్య బృందం

కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. మలప్పురం జిల్లాకు చెందిన 14 ఏళ్ల బాలుడికి ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయింది. ఆదివారం చికిత్స పొందుతూ బాలుడు మరణించినట్లు కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ తెలిపారు. ఆదివారం ఉదయం 10.50 గంటలకు బాలుడికి తీవ్రమైన గుండెపోటు వచ్చిందని, అతడిని బతికించేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు ఆమె వెల్లడించారు. "

మిగతా 2లో..





# పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు

## భద్రాచలం వద్ద 43 అడుగులకు గోదావరి నీటిమట్టం

- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- పెదవాగును పరిశీలించిన మంత్రి తుమ్మల
- జూరాల ప్రాజెక్టుకు పోటెత్తిన వరద
- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ మధ్య నిలిచిపోయిన రాకపోకలు
- నిండుకుండలా హైదరాబాద్ హుస్సేన్ సాగర్
- ఓపెన్‌కాస్ట్ గనుల్లోకి చేరిన నీరు..
- సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి
- తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు
- ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల నుంచి వస్తున్న వరదలతో తెలంగాణ ఎగువన వున్న వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. దీంతో ఎగువ నుంచి కాళేశ్వరం, మేడిగడ్డ, తుపాకుల గూడెంతో పాటు ఛత్తీస్ ఘడ్ నుంచి వస్తున్న వరదతో భద్రాచలం వద్ద గోదావరి పెరిగింది. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ క్రమంలో లోతట్టు ప్రాంతాల వాసులను అధికారులు అలెర్ట్ చేశారు. అయితే 48 అడుగులకు చేరుకుంటే రెండవ ప్రమాదం జారీ చేస్తారు. కాగా ఛత్తీస్ ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల నుంచి భారీగా వరద అంతా శబరి మీద పడింది. శబరి నీటి ప్రవాహం వేగంగా పెరిగింది. ప్రస్తుతం శబరి 38 అడుగులకు చేరుకోవడంతో అక్కడ కూడా మొదటి ప్రమాద హెచ్చరిక ప్రారంభమైంది. దీంతో గోదావరి స్పీడ్ తగ్గింది. భద్రాచలం వద్ద గోదావరి కొద్ది మేరకు పెరుగుతున్నది. ఇది మరింత పెరిగి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు వస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో ముందస్తు హెచ్చరికల్ని ఇప్పటికే అధికారులు జారీ చేశారు. రెండో ప్రమాద హెచ్చరిక తర్వాత పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మిగతా 2లో..

## డిప్యూటీ స్పీకర్ పదవి మాకు ఇవ్వాల్సిందే

### అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షం డిమాండ్

### రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం



బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్లమెంట్‌లో చేపట్టాల్సిన కార్యాచరణ గురించి చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో ప్రతిపక్ష పార్టీల నేతలు తమ డిమాండ్లను వినిపించారు. పార్లమెంట్ వేదికగా తమ గొంతు వినిపించేందుకు అవకాశం ఇస్తామన్న భరోసా కల్పించాలని కోరారు. డిప్యూటీ స్పీకర్‌ను ప్రతిపక్ష సభ్యుల నుంచి ఎంపిక చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరాం రమేశ్, కె. సురేశ్ కోరారు. నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్, బిహార్, ఒడిశాలకు ప్రత్యేకహోదా కల్పించాలని వైకాపా, జేడీయూ, బిజేడీ పార్టీల

మిగతా 2లో..

## ఘనంగా సికింద్రాబాద్ మహాకాళి అమ్మవారి బోనాలు

- అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- పట్టు వస్త్రాలు సమర్పణ.. ప్రత్యేక పూజలు
- అమ్మవారికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బంగారు బోనం
- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు!
- అమ్మవారికి మొదటి బోనం సమర్పించిన పొన్నం ప్రభాకర్



సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాలు ఘనంగా సాగుతున్నాయి. అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. సికింద్రాబాద్‌లోని మహాకాళి ఆలయం ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరుస్తోంది. తెల్లవారుజామున అమ్మవారికి మహా హారతి, కుంకుమ, పుష్ప అర్చనలు నిర్వహించారు. సాకలు సమర్పించి విశేష నివేదన చేశారు. అమ్మవారిని

మిగతా 12లో..

## ఢిల్లీ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి..

### ఇరిగేషన్ వ్యవస్థపై రివ్యూ మీటింగ్

ఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఇరిగేషన్ వ్యవస్థపై దేశ రాజధానిలోని ఆయన నివాసంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రేవంత్ రెడ్డి అధికారిక నివాసంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే శనివారం రోజున

మిగతా 12లో..

## మోడీ ప్రభుత్వంలో దేశంలో అనేక మార్పులు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అధికారంతో, ఎన్నికలతో సంబంధం లేకుండా పార్టీ సంస్థాగతంగా ముందుకెళ్లే పార్టీ బీజేపీ మాత్రమేనని తెలిపారు. సిద్ధాంతపరంగా, కార్యకర్తల ఆధారంగా, ప్రజాస్వామ్యయుతంగా నడుచుకునే పార్టీ బీజేపీ అని అన్నారు. నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఘనత నరేంద్ర మోడీదని కొనియాడారు. మోడీ ప్రభుత్వంలో దేశంలో అభివృద్ధి పరంగా అనేక మార్పులొచ్చాయని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో దేశ వ్యతిరేక శక్తులు బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు, అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు

మిగతా 2లో..

## బంగ్లాదేశీయులకు ఆశ్రయం ఇస్తా..

### మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్య

ఓ వైపు భారత సైన్యం బంగ్లాదేశీ చొరబాటు దారులను అడ్డుకునేందుకు కృషి చేస్తుంది. మరోవైపు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బంగ్లాదేశీయులకు ఆశ్రయం కల్పిస్తానంటూ సంచలన ప్రకటన చేశారు. శరనార్థులు బెంగాల్ తలపులు కొడితే సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానంటూ వ్యాఖ్యానించారు. శరణార్థులపై

మిగతా 2లో..

## రాష్ట్రానికి బాల్ బేవరేజ్ ప్యాకేజింగ్ యూనిట్

### రూ.700 కోట్ల పెట్టుబడి పెట్టనున్న కంపెనీ

రాష్ట్రంలో పెట్టుబడులను పెట్టేందుకు మరో కంపెనీ ముందుకొచ్చింది. బీర్లు, శీతల పానీయాలు, పర్ఫ్యూమ్‌ల కంపెనీలకు అల్యూమినియం టిన్నులను సరపరా చేసే బాల్ బేవరేజ్ ప్యాకేజింగ్ యూనిట్‌ను తెలంగాణలో నెలకొల్పేందుకు 'బాల్ ఇండియా' కంపెనీ ముందుకొచ్చిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ కంపెనీ రూ.700 కోట్ల మేర పెట్టుబడులతో ఉత్పాదన

మిగతా 12లో..





## చిన్నారుల వినూత్న నిరసన

### కుక్కల బారి నుండి కాపాడలంటూ పీఎస్‌లో ఫిర్యాదు

వీధి కుక్కల బారి నుండి తమను కాపాడలంటూ.. కొంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్మన్ పై ఫిర్యాదు చేసేందుకు కొంతమంది చిన్నారులు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. వారంతా.. కుత్బుల్లాపూర్ లోని పలు కాలనీలకు సంబంధించిన చిన్నారులు కాగా.. రేవంత్ అంకుల్ 'మా ప్రాణాలకు భరోసా ఏది' అంటూ ప్రకార్డులతో నిరసన తెలిపారు. జంట నగరాలలో వీధి కుక్కల సమస్య తీవ్రమైంది. చిన్నారులపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరచి మరణానికి కారణమవుతున్నాయి.. చిన్నారులను బయటికి పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు. కొంపల్లి మున్సిపాలిటీ %చీజూ% కాలనీలో గత రెండు రోజులలో ముగ్గురు పిల్లల్ని, ఒక పెద్దాయనని


మిగతా 12లో..

## ఆగస్టులో ఇందిరమ్మ ఇళ్లు

### మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకంతో అంతకు ముందటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఫుల్ స్టాప్ పెట్టింది. రెండో టర్మ్ చివరిలో కేసీఆర్ ప్రభుత్వం గృహలక్ష్మీ పథకాన్ని ప్రకటించింది. ఇళ్లు కట్టుకునేవారికి నగదు డబ్బులు అందిస్తామని ప్రకటించింది. అప్పుడు కొందరు ఇళ్లు కట్టడం ప్రారంభించారు కూడా. కానీ, ఆ డబ్బులు వారికి అందలేదు. వారంతా ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. వారితోపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందక బడుగు, బలహీన వర్గాల్లో

మిగతా 12లో..



# సంపాదకీయం

## హామీల అమలు కోసం నానా తంటాలు

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. ఎమ్మెల్యేలు పార్టీని వీడిపోతున్నా..కట్టడి చేసుకోలేని వారు.. మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తోంది. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత మన కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయిం చింది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. ఏడు నెలలకే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే..కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్నారు. ఉన్న ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. కానీ సుప్రీం సుతిమెత్తగా మొట్టికాయలు వేసిందనే చెప్పాలి. విచారణ కమిషన్ జడ్జిని మార్చండి అని చెప్పిందే తప్ప..విచారణ ఆపమని చెప్పలేదు. దీనికి కూడా సుప్రీం తమకే అనుకూలంగా చెప్పిందని కెటిఆర్ తదితరులు జబ్బలు చర్చుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమంటున్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని భరోసా ఇస్తోంది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15 గడువు కంటే ముందే ఏకకాలంలో రుణమాఫీ చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతుల ఖాతా సంఖ్య 70లక్షలే. ఇంకా దాదాపు 6.36 లక్షల మంది రైతులకు రుణాలు ఉన్నా రేషన్ కార్డులు లేవు. వారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. ఆ లబ్ది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదుకుందా అంటే అదీ లేదు. ఏనాడూ బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాలను పరిశీలించిన పాపాన పోలేదు. రైతులు ఏం పంట వేయాలో తామే చెబుతామని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ నష్టాల ఊబిలోకి దించారు. రబీలో పంట వేసుకోవాలా వద్దా, వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా లేదా అన్న సంశయంతో చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరం అయ్యారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని నడిసంద్రంలో వదిలేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో భయపెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భారీ లెక్కలతో పబ్బం గడిపారే తప్ప ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాలకు, రైతుల అభివృద్ధికి పాటుపడలేదు. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబ సభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేసుకుంటూ..ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ నడుం బిగించింది. రైతురుణమాఫీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యల్లో చిత్తశుద్ధి ఉంది. ఎందుకంటే ఈ హామీ అమలు కోసం వారు నానా తంటాలు పడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచీ రాష్ట్ర పురోగాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రైతులను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు పక్కా ప్రణాళికలను రూపొందిస్తోంది.

# పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు

మొదటిపేజీ తరువాయి..

అశ్వారావుపేట మండలంలోని పెదవాగు కొట్టుకుపోవ డంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదవాగు ప్రాజెక్ట్‌ను ఆయన పరిశీలించారు. నీట మునిగిన ఇండ్లను పరిశీలించి బాధితులకు తక్షణం సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులను ఆదుకంటామని హామీనిచ్చారు. కాగా,పెదవాగు కొట్టుకుపోవడంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వర్షా కాలానికి ముందు పెదవాగు ప్రాజెక్టు స్థితిగతులు ఏంటి అనే వివరాలను తనిఖీలు చేశారా? పెదవాగుకు సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకోవడానికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశిం చింది. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురికి మెమోలు జారీ చేసింది. పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 30 మంది పనిచేయాల్సి ఉండగా.. కేవలం 10 మంది మాత్రమే పనిచేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిన ఈఈ సురేశ్‌కుమార్, డీఈఈ కృష్ణ, ఏఈఈ కృష్ణతో పాటు మరో అధికారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ సెక్రటరీకి భద్రాద్రి జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి లేఖ రాసిన విషయం తెలిసిందే.

కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతున్నది. దీంతో కర్ణాటకు జలాశయాల నుంచి భారీగా వరద నీరు జూరాల జలాశయానికి వచ్చి చేరుతుండటంతో జూరాల వద్ద కృష్ణమ్మ జలసందడి చేస్తోంది. ఆదివారం సాయంత్రం కర్ణాటకలోని ఆల్మట్టికి ఇన్‌ఫ్లో 1,25,000 క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 1,45,750 క్యూసెక్కులుగా నమోదైంది. ఆల్మట్టి సామర్థ్యం 129.72 టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 91.90 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. నారాయణపూర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 1,25,000 క్యూసెక్కులు ఉండగా.. 25 గేట్లు తెరవగా.. అవుట్‌ఫ్లో 1,45,750 క్యూసెక్కులు నమోదైంది. నారాయణపూర్ సామర్థ్యం 33.313 టీఎంసీలకుగానూ 28.820 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. జూరాలకు 1,11,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా జూరాల 22 గేట్ల తెరచి దిగువకు 84,238 క్యూసెక్కులు వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.805 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తికి 30,407 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతలకు 1,500 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్-1కు 1,300 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 870, కుడి కాలువకు 596 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 300 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం జూరాల నుంచి 1,19,253 క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా మరో వారం రోజుల పాటు వరద ప్రవాహం ఇలాగే కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలలతో ములుగు జిల్లా టేకులగూడెం గ్రామం వద్ద గల రేగుమాకు వాగు వంతెన పై నుంచి ప్రవహిస్తున్నది. దీంతో తెలంగాణ-ఛత్తీస్‌గ రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కాగా,తెలంగాణతోపాటు ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుం డటంతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు జలకళ సంతరించుకుంటున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వరద పోటెత్తడంతో గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు క్రమంగా వరద ప్రవాహం పెరుగుతున్నది. ప్రాజెక్టుకు 90,800 క్యూసెక్కుల నీరు వస్తున్నది. దీంతో అధికారులు 17 గేట్లు ఎత్తి 66,810 క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా 33,084 క్యూసెక్కులు వదలుతున్నారు. జూరాల ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 318.516 మీటర్లు కాగా ప్రస్తుతం 317.50 మీటర్ల వద్ద నీరు ఉన్నది. జలాశయం నీటి నిల్వ 9.657 టీఎంసీలు. ఇప్పుడు 7.645 టీఎంసీలు ఉన్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వానతో హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ జలాశయానికి వరద పోటెత్తుతోంది. వరద నీటితో ప్రస్తుతం హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దాంతో మారియట్ హొటల్ వద్దనున్న మత్తడి వద్ద సందడి వాతావరణం నెలకొంది. భారీగా దిగువకు దూకుతోన్న నీటిని చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపారు. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం(ఎఫ్‌టీఎల్) 514.75 మీటర్లుకాగా ప్రస్తుతం 513.23 మీటర్ల నీటి మట్టం నమోదైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాగల మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో దిగువన ఉండే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలను జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. కాగా కోల్‌బెల్ట్‌లోని జిల్లాల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. భద్రాద్రి జిల్లాలోని ఇల్లందు, కోయగూడెం ఓపెన్‌కాస్ట్ గనుల్లోకి వర్షపు నీరు చేరింది. దీంతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 35 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు ఆగిపోయాయి. పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామికవాడలో గత నాలుగు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. రోజుకు 80 వేల టన్నుల మేర బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో ఓపెన్‌కాస్ట్ గనుల్లో చేరిన నీటిని అధికారులు బటయకు పంపిస్తున్నారు. ఇక భారీ వర్షాలతో నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులోకి వరద ప్రవాహం పెరుగుతున్నది. ప్రాజెక్టులోకి 19,686 క్యూసెక్కుల నీరు వస్తుండగా, 18,227 క్యూసెక్కుల వరద బయటకు వెళ్తున్నది. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్‌లోకి 385 క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా.. ప్రస్తుతం 1387 అడుగులుగా ఉన్నది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి 4.06 లక్షల క్యూసెక్కుల నీరు వస్తున్నది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి వరదను వదులుతున్నారు. భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద జలకళ సంతరించుకున్నది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో 10 మీటర్ల ఎత్తులో వరద ప్రవహం ఉన్నది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 38 అడుగుల వద్ద కొనసాగుతున్నద. సాయంత్రం వరకు ఇది 40 అడుగులకు చేరే అవకాశం ఉన్నది. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం వాయువ దిశగా కదులుతూ ఉదయం 8.30 ఒడిశాను ఆనుకొని ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న 12గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని పేర్కొంది. రుణపవన ద్రోణి సగటు సముద్రమట్టం వద్ద జైసల్మేర్, కొటా, గుణ, మాండ్లా, ఇంటీరియర్ ఒడిశా, ఛత్తీస్‌గఢ్.. తూర్పు-ఆగ్నేయ బంగాళాకాతం మీదుగా అల్పపీడనం మధ్యగా వెళ్తుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల మూడురోజు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.పలుచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లా భారీ వర్షాపాతం నమోదైంది. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, హన్మకొండ, ములుగు, ఆదిలాబాద్‌లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. మరికొద్ది జిల్లాల్లో మోస్తరు వాన కురిసింది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా వెంపల్లెలో 18.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. అలాగే, ముప్కల్‌లో 12.5, అలూర్‌లో 15, నవీపేటలో 11.8, రేంజల్‌లో 11.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా మామడలో 13.8, ఖానాపూర్‌లో 11.9, ములుగ జిల్లా మల్లంపల్లిలో 12.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.



# డిప్యూటీ స్పీకర్ పదవి మాకు ఇవ్వాల్సిందే

మొదటిపేజీ తరువాయి..


నేతలు డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్ హిందూ భక్తుల 'కావిడి యాత్ర' అంశాన్ని ప్రస్తావించారు. కావిడి యాత్ర జరిగే మార్గంలోని హొటళ్లపై కచ్చితంగా యజమాని పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలోనే వివాదం ప్రారంభమైందన్నారు. ఇలా చేయడం వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ముస్లిం సామాజిక వర్గానికి చెందిన హొటల్ యజమానులు ఆందోళన చేస్తున్నట్లు వివరించారు. దీనిపై ఈ సమావేశాల్లో ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సమావేశం అనంతరం పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 44 పార్టీల నుంచి 55 మంది నేతలు సమావేశానికి హాజరైనట్లు చెప్పారు. సభలను సజావుగా నడిపించే బాధ్యత అధికారపక్షంతోపాటు ప్రతిపక్ష నేతలపైనా ఉంటుందన్నారు. పార్లమెంట్ నిబంధనలకు లోబడి ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కీలకమైన 24 శాఖలకు సంబంధించి స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, వాటికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా వివిధ శాఖల మంత్రులతో ఎంపీలు నేరుగా సంప్రదింపులు జరిపేందుకు వీలుగా సంప్రదింపుల కమిటీలను పునరుద్ధరించాలని అఖిలపక్ష భేటీలో కోరినట్లు ఆయన తెలిపారు.



# బీసీసీఐ కీలక ప్రకటన..

### భారతీయ అథ్లెట్లకు 8.5 కోట్ల సాయం

పారిస్ ఒలింపిక్స్ 2024 ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉంది. దీంతో ఈ టోర్నీపై అభిమానుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. జులై 26 నుంచి ప్రారంభమై ఆగస్టు 11 వరకు కొనసాగుతాయి. జులై 26న ప్రారంభోత్సవం, ఆగస్టు 11న ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. ఇందుకోసం భారత అథ్లెట్ల బృందం రికార్డు బద్దలు కొట్టి పతకం సాధించేందుకు పూర్తిగా సిద్ధమైంది. అయితే అదే సమయంలో.. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (%దీజజ×%) కూడా తమ అథ్లెట్ల నుంచి పతకాలు ఆశిస్తున్నట్లు తెలిపింది. ఒలింపిక్ ప్రచారాన్ని దృష్టిలో ఉంచుకుని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ)కి బీసీసీఐ రూ.8.5 కోట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని స్వయంగా బీసీసీఐ సెక్రటరీ జై షా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా వెల్లడించారు. ఈసారి పారిస్ ఒలింపిక్స్‌లో భారతదేశం నుంచి 117 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిసిందే. ఇది కాకుండా.. క్రీడా మంత్రిత్వ శాఖ 140 మంది సహాయక సిబ్బందిని ఆమోదించింది. ఇందులో క్రీడా అధికారులు కూడా ఉన్నారు. ప్రభుత్వ ఖర్చుతో 72 మంది సహాయక సిబ్బందిని మంజూరు చేశారు. పారిస్ ఒలింపిక్స్ జూలై 26న ప్రారంభమై ఆగస్టు 11 వరకు కొనసాగుతాయి. గత టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ నుంచి 119 మంది క్రీడాకారులు పాల్గొని 7 పతకాలు సాధించారు. వీటిలో జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా సాధించిన చరిత్రాత్మక స్వర్ణ పతకం కూడా ఉంది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన ఆటగాళ్లలో షాట్‌పుట్ అథ్లెట్ అభా ఖతువా పేరు జాబితాలో లేదు.




## కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ కలకలం

మొదటిపేజీ తరువాయి..

వెంటిలేటర్‌పై బాలుడికి చికిత్స అందిస్తున్నారు. ఈ రోజు ఉదయం నుంచి మూత్ర విసర్జన తగ్గింది. కార్డియాక్ అరెస్ట్ తర్వాత, డాక్టర్లు అతడిని బతికించే ప్రయత్నాలు చేసినా విఫలమయ్యాయి. 11.30 గంటలకు అతను మరణించాడు" అని వీణా జార్జ్ తెలిపారు. నిపా ప్రోటోకాల్ ప్రకారం అంత్యక్రియనను నిర్వహించనున్నట్లు మంత్రి చెప్పారు. బాలుడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ చర్చించిన తర్వాతే అంత్యక్రియలకు సంబంధించిన మరిన్ని విషయాలను నిర్ణయిస్తామని జార్జ్ తెలిపారు. గతంలో నాలుగు సార్లు రాష్ట్రాన్ని వణికించిన నిపా వ్యాధి నివారణకు ప్రత్యేక కార్యాచరణ క్యాలెండర్ రూపొందించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. 2019, 2021, 2023లో కోజికోడ్ జిల్లాలో, 2019లో ఎర్నాకులం జిల్లాలో నిపా వ్యాప్తి నమోదైంది. కోజికోడ్, వాయనాడ్, ఇడుక్కి, మలప్పురం, ఎర్నాకులం జిల్లాల్లోని గబ్బిలాలలో నిపా వైరస్ యాంటీబాడీల ఉనికిని గుర్తించారు. నిపా' వైరస్‌పై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ మరణం నిపా వైరస్ కారణంగానే సంభవించిందని ధృవీకరించుకున్న వెంటనే కేరళకు వైద్య బృందాన్ని పంపించింది. ప్రాణాంతకంగా మారిన ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు చర్యలు చేపట్టింది. కేరళ రాష్ట్రానికి ఆ మేరకు సూచనలు జారీ చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయాన్ని అందిస్తామని వెల్లడించింది. కేస్ ఇన్వెస్టిగేషన్, వ్యాధి సంక్రమణ విస్తృతిని గుర్తించేందుకు సాంకేతిక సహాయాన్ని అందించనుంది.

## బంగ్లాదేశీయులకు ఆశ్రయం ఇస్తా..

మొదటిపేజీ తరువాయి..

ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ప్రస్తావిస్తూ..ఈ హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ హింసాకాండ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భారీ ప్రకటన చేశారు. ఆదివారం కోల్‌కతాలో అమరవీరుల దినోత్సవ ర్యాలీ సందర్భంగా విక్టోరియా హౌస్ ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో మమతా బెనర్జీ బంగ్లాదేశ్ ప్రజలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బంగ్లాదేశీయుల కోసం పశ్చిమ బెంగాల్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన విషయాలను మనం ప్రేరేపించకూడదని మమతా బెనర్జీ అన్నారు. బంగ్లాదేశీయులు మా తలుపు తడితే వారికి ఆశ్రయం ఇస్తామన్నారు. శరణార్థులపై ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ప్రస్తావిస్తూ.. "హింసాత్మక బంగ్లాదేశ్‌లో బెంగాల్ నివాసితువుల బంధువులకు నేను పూర్తి మద్దతునిస్తాను. మీరు బెంగాల్ తలుపు తడితే, నేను మీకు సహాయం చేస్తాను." అని ఆమె చెప్పారు. బంగ్లాదేశ్‌లో ఉన్న మీ కుటుంబ సభ్యులకు.. చదువుకోవడానికి అక్కడికి వెళ్లిన వాళ్లకుచికిత్స కోసం వెళ్లి తిరిగి రాలేని వారికి సాయం అందిస్తానన్నారు. ఆమె మాట్లాడుతూ, "నేను బంగ్లాదేశ్ గురించి మాట్లాడలేను. ఎందుకంటే అది వేరే దేశం. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా.. భారత ప్రభుత్వం చేతుల్లో ఉంది. కానీ నిస్సహాయ ప్రజలు బెంగాల్ తలుపు తడితే.. ఖచ్చితంగా వారికి ఆశ్రయం ఇస్తా. ఈ విషయానికి నేను కట్టుబడి ఉంటా.. ఎందుకంటే దీనిపై ఐక్యరాజ్యసమితి తీర్మానం ఉంది. ఎవరైనా శరణార్థులు ఉంటే.. పరిసర ప్రాంతం వారికి ఆశ్రయం కల్పిస్తుంది." అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## మోడీ ప్రభుత్వంలో దేశంలో అనేక మార్పులు

మొదటిపేజీ తరువాయి..

తొలగిస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని దుయ్యబట్టారు. అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడించాలని కుట్ర చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కిషన్ రెడ్డి తెలిపారు. జమ్మూ కశ్మీర్ లో దేశ వ్యతిరేక శక్తులను పెంచిపోషించేందుకు వీలుగా ఉన్న ఆర్టికల్ 370ని తొలగించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసి, బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు హక్కులు కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదని ప్రశంసించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు కూడా సాధించలేదు.. కానీ, రాహుల్ ప్రధానమంత్రి అయినట్లు ఊహాగానాల్లో తేలిపోయారని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోయి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీని దేశ రాజకీయాల్లో మొదటిసారిగా చూస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన అసహనంతో పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అబద్ధాలు, తప్పుడు ఆరోపణలతో విషం చిమ్మారని వ్యాఖ్యానించారు. దేశాన్ని చీల్చడం, దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం కల్పించడమే కాంగ్రెస్ ఉద్దేశమని మండిపడ్డారు. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలోకి దిగలేదు.. కానీ, బిజెపిపై మెజారిటీ సాధించిందని కిషన్ రెడ్డి తెలిపారు. అందుకు కారణం మజ్లిస్ పార్టీతో కుమ్మక్కవ్వడమేనని ఆరోపించారు. మతోన్మాద శక్తులు ఏకమై బీజేపీని ఓడించే ప్రయత్నం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసేది కాంగ్రెస్ పార్టీ.. కాని, బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేసింది మజ్లిస్ పార్టీ అని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి పెరిగిపోతుందని దేశ ప్రజలు గ్రహించారన్నారు.

## వనపర్తి ఇందిరా కాలనీలో సమస్యకు స్పందించిన ఎమ్మెల్యే

– వర్షాలకు కుంటలోని నీరు కాలనీలోకి రాకుండ తగు చర్యలు

వనపర్తి టౌన్, జులై 21(ప్రజా జ్యోతి):
ఇందిరా కాలనీ వాసులకు ఎర్రగట్టు కుంట వల్ల తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని ఓ మహిళ చేసిన ఫోన్ కాల్ కు వెంటనే స్పందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగు చర్యలు





చేపట్టారు. ఆదివారం ఉదయం కుంట వద్ద జరుగుతున్న అత్యవసర పనులను ఆయన పరిశీలించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కుంటలోని నీరు ప్రజలు ఉండే ప్రాంతాలోకి రాకుండా ఉండేందుకు కాలువను ఏర్పాటు చేయించారు. కాలని వాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కు సూచించారు. గత పాలకులు చేసిన పనులకు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుంట వల్ల ఎవరికి ఇబ్బందులు రాకుండా చూడాలని కాలనీవాసులు ఎమ్మెల్యేతో వాపోయారు. ప్రస్తుతం కుంటలో నీళ్లు ఉన్నాయని వర్షాలు ఆగిన తర్వాత అందుకు కావలసిన చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకి సిబ్బంది హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అసెంబ్లి సమన్వయ కర్త లక్కాకుల సతీష్, బొంబాయి మన్నెంకొండ, కాలనీవాసులు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

- గర్భవతులకు వైద్య పరంగా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశం
- వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచనలు చేసిన ఎమ్మెల్యే

వనపర్తి, జులై 21 (ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ (ఎంసీహెచ్) ప్రసూతి ఆసుపత్రిని ఆదివారం వనపర్తి తూడి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో బాలింతలకు చిన్నారులకు, గర్భవతులకు అందించే వైద్య సేవల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు, బాలింతలకు గర్భవతులకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే వారికి



మెరుగైన చికిత్స అందించాలని వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వైద్యులు పగిడాల శ్రీనివాస్ పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాణిక్యేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 21 (ప్రజా జ్యోతి):
ఆదివారం ఆషాడ గురు పౌర్ణమి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని స్థానిక రాంలీలా మైదానంలో మాతా మానికేశ్వరి భక్తబృందం



ఆధ్వర్యంలో మాతా మాణిక్యేశ్వరి అమ్మవారికి వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా మాణిక్యేశ్వర భక్త బృందం సభ్యులు రిటైర్డ్ టీచర్ జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ దర్శనం తప్పకుండా చేసుకోవాలి జీవ హింస చేయరాదు అందరూ హైందవ ధర్మం పాటించి తీరాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాత మానికేశ్వరి భక్తులు నాగప్ప,అచ్యుత్ రెడ్డి,యం. నాగప్ప,శేఖర్ గౌడ్,యం.వెంకటయ్య,నర్సింహా, భీమ్ రెడ్డి,మహేందర్,కృష్ణయ్య,వెంకటప్ప,బల్ల సువ్వాన్న గౌడ్, రుద్ర సముద్రం రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల అడవుల్లో వెలసిన అక్క మహాదేవి గుహలను సందర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట జూలై 21 ( ప్రజాజ్యోతి ):
శ్రీశైలం నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లమల్ల కొండల్లో అక్క మహాదేవి గుహలను డాక్టర్ వంశీకృష్ణ ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లమల్ల ప్రాంతంలో గల శ్రీశైలం చరిత్రలోనే ఒక ముఖ్యమైన ప్రదేశం అని, అక్క మహాదేవి గుహలు పూర్వ చారిత్రక కాలాల నుండి వచ్చాయని నమ్ముతారని అన్నారు. ఈ గుహలకు 12 వ శతాబ్దపు గొప్ప సాధువు తత్వవేత్త అయిన అక్క మహాదేవి పేరు పెట్టారు. ఆమె వీరశైవ భక్తి ఉద్యమంతో అనుబంధం కలిగి ఉందని, ఉద్యమంతో పాటు కనడ భక్తి సాహిత్యానికి గొప్పగా దోహదపడిందని, ఆమె గుహలలో తపస్సు చేసిందని పురాణాల ప్రకారం అక్కమహాదేవి గుహల్లో శివలింగానికి ప్రార్థనలు నిర్వహించే వారన్నారు. అనంతరం నల్లమల్ల అడవుల్లో ఉన్న కృష్ణా నదుల మధ్య బోటింగ్ చేసి అడవి అందాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో అత్యంత వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

### గురుపౌర్ణమి సందర్భంగా భక్తులకు బాబా పాద స్పర్శ దర్శనం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 21 (ప్రజా జ్యోతి):
ఆషాడ గురు పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీ షిరిడి సాయిబాబా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం నారాయణపేట జిల్లా



మఖ్తల్ పట్టణంలోని వాసవి సాయి నగర్ కాలనీలో వెలిసిన ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో వేకువజామున ఐదు గంటలకు బాబా వారికి కాగడ హారతి ఇవ్వడం జరిగింది, అనంతరం విఘ్నేశ్వరునికి,దత్తాత్రేయ స్వామి వారికి మంగళ స్నానం నిర్వహించి బాబా వారికి పంచలోహ విగ్రహ మూర్తికి పంచామృతాభిషేకం,అర్చనతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి శిరిడి మాజే పండరీపూర్ చోటే హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా వారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయానికి పెద్ద సంఖ్యలో పోటెత్తారు. బాబా వారి దర్శనానికై విచ్చేసిన వందలాది మంది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. బాబా వారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు క్యూలైన్ లో బారురుతీరారు, మధ్యాహ్నం శ్రీ షిరిడి



సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్న హారతి ఇవ్వడం జరిగింది. అనంతరం బాబా వారికి భక్తులు తీసుకువచ్చిన ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. తదనంతరం గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా వారిని దర్శనం చేసుకునేందుకు వచ్చిన భక్తులకు శ్రీ శిరిడి సాయిబాబా పాద స్పర్శ దర్శనం కల్పించారు. గురు పౌర్ణమి రోజున బాబా వారి పాద స్పర్శ దర్శనం కల్పించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు తెలిపారు. భక్తులు బాబా వారిని దర్శనం చేసుకొని అన్నతీర్థప్రసాదాలు స్వీకరించారు. బాబా వారి దర్శన నిమిత్తం విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

## ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ జూలై 21 ( ప్రజా జ్యోతీ బ్యూరో )
గత రెండు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ, మునిసిపల్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రెయిన్స్ లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు కలగకుండా ప్రతి డ్రెయిన్ నుండి వర్షపు నీరు ఆటంకం లేకుండా ప్రవహించేలా చూడాలన్నారు. జిల్లాలోని నీటి వనరుల నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రిజర్వాయర్, చెరువుల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. పొంగుతున్న వాగులు, నిండివున్న చెరువుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా



జాగ్రత్తలు తీసుకువాలన్నారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలు నిలిపి, బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలని, బాధ్యత గల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కూలిపోయే, శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు అధికారులకు సమాచారం అందిస్తే, అధికారులు సహాయ పునరావాస చర్యలు తీసుకుంటారని తెలిపారు. రెవెన్యూ,మున్సిపల్, పంచాయితీ రాజ్ ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారని ఆమె తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పాఠశాల, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ వైర్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేయాలని, వ్రేలాడే విద్యుత్ తీగలు, ఇండ్ల పై నుండి వెళ్లే తీగలు, రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ షాక్ లతో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వలు ఉండకుండా, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్, మునిసిపల్, ఇర్రిగేషన్ తదితర శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**వర్షాలపై కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు**

వర్షాల నేపథ్యం లో సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి తెలిపారు. వర్షాల వలన ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా కంట్రోల్ రూం నంబర్ 08542241165 కు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, ఆర్డీవోలు, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా భవాసర్ క్షత్రియ సమాజ్ మహిళలు గోరింటాకు పండుగ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 21 (ప్రజా జ్యోతి):
ఆశాడ మాసాన్ని పురస్కరించుకొని భావసార్ సమాజ్ మహిళలు గోరింటాకు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం





నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో కొలువైన స్థానిక శ్రీ నల్ల జానమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో భవాసర్ క్షత్రియ సమాజ్ మహిళలు ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకుని గోరింటాకు పండుగను ఘనంగా జరుపుకున్నార. ఈ సందర్భంగా భవాసర్ క్షత్రియ సమాజ్ ప్రెసిడెంట్ నౌలే రంజన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఈ మెహేంది పండుగ మహిళలు ఎక్కువగా జరుపుకుంటారని ఆమె తెలిపారు. గోరింటాకు పండుగ అంటే గోరింటాకు ఎలా పుట్టింది అంటే గౌరీ అమ్మవారు రక్తపు బొట్టు నుంచి ఈ గోరింటాకు చెట్టు పుట్టిందని కాబట్టి గోరింటాకు అంటే కచ్చితంగా మహిళలు గోర్లకు పెట్టుకునేందుకు చాలా ఇష్టపడతారన్నారు. వర్షాకాలంలో గోర్లు పుచ్చుకోవడం క్రిమి కీటకాలు చేతుల్లోకి పోవడం జరుగుతుంది కాబట్టి మన పూర్వీకులు ఈ గోరింటాకు సాంప్రదాయాన్ని కనిపెట్టారంటూ ఆమె తెలిపారు. గోరింటాకు పెట్టుకోవడం వలన వంటిలోని వేడిని తీసేసి చల్లగా పెడుతుందని అలాగే చేతికి యాంటీబయాటిక్ గా గోరింటాకు పని చేస్తుంది ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భవసార సమాజ్ వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర కార్ విజయలక్ష్మి,సెక్రటరీ నౌలే అనసూయ, కోశాధికారి సరితా,జాయింట్ సెక్రెటరీ నిమ్కర్ మాధురి, కమిటీ మహిళలు బాసూత్కర్ లక్ష్మి,బోడికే పద్మ,డగే విజయ లక్ష్మి,అనిత,అరుంధతి,బొడికే మాధురి, అషు,రేణుక,బాయి,రంగ్దల్,గాయత్రి తదితర మహిళలు పాల్గొన్నారు.

## మా కాలనీ రోడ్డు కష్టాలు తీరేదేన్నడు?

-రోడ్డు మరమ్మతులపై అభ్యర్థించిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు
-చినుకు పడితే చాలు మా కాలనీకి వెళ్లే రోడ్లన్నీ చిత్తడి చిత్తడే
-రోడ్డుపై జారిపడ్డామో పట్టించుకునే నాధుడే కరువు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 21 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో గల ఎల్లమ్మ కుంట,



చర్చి వెనకాల ఉన్న కాలనీవాసులు గత కొంతకాలంగా కాలనీకి వెళ్లే రోడ్డు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక తమ కాలనీ రోడ్డు



కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏప్రిల్ 8న మున్సిపల్ అధికారులకు కాలనీవాసులు కొందరు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి గత కమిషనర్ కు రోడ్డు మరమ్మత్తులకై వినతిపత్రం ఇస్తూ మొరపెట్టుకున్న కాలనీ వైపు చూసిన అధికారి లేడు అని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు వార్డు ఆఫీసర్లను ఏర్పాటు చేశారు కానీ పేరుకే వార్డు ఆఫీసర్ ఉన్నా కానీ కనీసం కాలనీ వైపు చూడలేదని,చర్చి వెనకాల కాలనీ అని చెబితే అదెక్కడ అనే దౌర్భాగ్యం దాపురించిందని, కాలనీ వాసులకు నిత్యం పోరాటమే గతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటులోనూ ఇదేతంగం.. మిషన్ భగీరథ కుళాయిలు ఏర్పాటు చేసే విషయంలోనూ ఇదే తతంగం అని వారు ఆవేదన చెందుతున్నారు. వార్డు కౌన్సిలర్ కి సమస్యను తెలిపిన వారి మాట కూడా అధికారులు పెడచెవిన పెడుతున్నారని వారు తెలిపారు. పందులతో బురదతో కాలనీ అస్తవ్యస్తంగా ఉందని దోమల బెడద అధికంగా ఉందని దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఇప్పటికైనా సంబంధిత మునిసిపల్ అధికారులు స్పందించి తమకు నడిచేటందుకు రోడ్డుపై చెట్లు తొలగించి మొరంతో నైనా రోడ్డు ఏర్పాటు చేసి తాత్కాలికంగా మరమ్మత్తులు చేయాలని వారు కోరారు. గత ఏప్రిల్ లో మా కాలనీలోని సమస్యలపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన మూడు నెలలు కావస్తున్న కనీసం స్పందించలేదని ఇప్పటికైనా కాలనీవాసులపై కనికరించి మరమ్మత్తులు చేయాలని లేదంటే కాలనీవాసులతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని కాలనీ వాడు నవీన్ హెచ్చరించారు.

## బాధితులకు అండగా ఉంటా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ జూలై 21 ( ప్రజా జ్యోతీ బ్యూరో )
గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు హన్వాడ మండలం టంకర గ్రామంలో కూలిపోయిన ఇండ్లను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అనంతరం బాధితులతో ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకుని పరామర్శించారు. ఎవరు కూడా పాత ఇండ్లల్లో నివాసించరాదని, ఆపదలు చెప్పిరావని ఆయన ప్రజలను హెచ్చరించారు. కాబట్టి ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. బాధితులకు అండగా ఉంటానని ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా ఆదుకుంటామని



ఆయన భరోసా ఇచ్చారు. నిర్వాసితులను పునరావాస కేంద్రాలలో ఉంచి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వాసితులకు వంట పాత్రలు, వంట సామాగ్రి, తాటిపర్తి, బెడ్ షీట్లు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సంస్థ ఎక్కడైతే ప్రజల బాధలు , కష్టాలు , సమస్యలు ఉంటాయో అక్కడ ప్రత్యక్షం అయ్యి వారికి సహాయం చేస్తుంది అని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థను అభినందించారు. ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ కిష్టానాయక్ , నయాబ్ తహసీల్దార్ ఖలీద్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్, మండల మహిళా అధ్యక్షురాలు నవనీత నర్సింహులు, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ , మేనేజర్ నర్సింహులు, బుద్ధారం సుధాకర్ రెడ్డి వేముల కృష్ణయ్య, వెంకటయ్య , చెన్నయ్య , తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది

-శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి

-నాగర్ కర్నూల్-ప్రజా జ్యోతి-జూలై 21:
లిలినాగర్ కర్నూల్ ప్రాంతం నీటితో ఎల్లవేళలా సుభిక్షంగా ఉంటుందని శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా నిర్వహించిన 83వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు శోభాయానంగా వేలాది భక్తుల మధ్య జరిగాయని.ఈ హోమాల వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉ





పశమనం లభిస్తుందని,ఈ ప్రాంతమంతా విశేషమైన ఆక్సిజన్ కలిగి ఉ ంటుందని,ఈ ప్రాంతంలో నివసించే వారికి రోగ బాధల నుండి నివారణ జరుగుతుందని అన్నారు.ఈ నెల 7 నుండి ఈరోజు వరకు నిర్వహించిన ప్రత్యేక హోమాలు రామాయణం భాగవత పారాయణాలు 800 మంది బ్రాహ్మణులచే ప్రత్యేకంగా చేసిన యాగం సంపూర్ణ ఫలితం పొందుటకు మహా పూర్ణావతి కార్యక్రమాన్ని వేద మంత్ర చరణుల మధ్య శాస్త్రక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం(22 జులై)ఉదయం 10 గంటలకు సామూహిక కుంకుమార్చన ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని పాల్గొన్న భక్తులందరికీ,స్వామివార్లకు నివేదించిన ముత్యాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## మెడికల్ కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్

నారాయణపేట జిల్లా: ఊట్కూరు మండలం జూలై 21 ( ప్రజాజ్యోతి)...
నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి గ్రామ సమీపంలోని నూతన ప్రభుత్వ వైద్య కళాశాల ను ఆదివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. వైద్య కళాశాల భవన సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్ చివరి దశ పనులను రెండు రోజులలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కళాశాలలో ప్రిన్సిపల్ గది, ఎగ్జామినేషన్ హాల్,





లెక్చర్ రూమ్, వివిధ ల్యాబ్ లను చూశారు. ప్రిన్సిపల్ గదితో పాటు, తరగతుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన విశాలమైన గదులలో అవసరమైన ఫర్నిచర్, ఇతర వసతి సౌకర్యాల పై మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ ను అడిగి తెలుసుకున్నారు. కళాశాల ఆవరణ చుట్టూ పెద్ద పెద్ద మొక్కలను నాటాలని సూచించారు. ఆస్పత్రి నిర్మాణ నమూనా చిత్రాన్ని పరిశీలించి చివరి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# రుణమాఫీతో రైతుల్లో ఆనందం

* కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేస్తుంది..!
* పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



**సంగెం,ఆత్మకూర్ జూలై21(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేస్తుందని,రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడమే చక్కటి ఉదాహరణ అని ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు.ఆదివారం రవీందర్ గౌడ్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందని అభినందనలు తెలియజేశారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డిలు రైతుల పట్ల కృతనిశ్చయంతో ఉండి ఏ ఆపద వచ్చినా మీకు మేము ఉన్నామంటూ రైతుల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడం అభినందనీయమన్నారు.నాడు వరంగల్ డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు జిల్లాలోని అన్ని పిఎసిఎస్ చైర్మన్లు రైతులకు రుణాలు కావాలని అడిగిందే తడవుగా ప్రతి రైతుకు రుణం అందించే విధంగా రుణాలు జారీ చేశారని అవన్నీ నేడు రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలో పడ్డాయని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మార్నేని రవీందర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ జరిగిందని దీంతో రైతులు ఆనందం వెలిబుస్తున్నారని తెలిపారు.రుణమాఫీ పొందిన రైతులతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా డిసీసీబీ బ్యాంకులో రైతు రుణాలు పొందవచ్చని సూచించారు.

## శ్రీ రాంరావు మహారాజ్ 89వ జయంతి వేడుకలు..

* కాంగ్రెస్ ప్రభుత్వం తీజ్ పండుగకు నిధులు ఇవ్వాలి
* బంజారా గిరిజన సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు సపావట్ మహేందర్ నాయక్ డిమాండ్



**సంగెంజూలై21(ప్రజాజ్యోతి):** మండలంలోని బిక్కోజినాయక్ తండా శివారు సపావట్ తండా గ్రామ ప్రజలు బాగుండాలని పంట పొలాలు బాగా బాగుండాలని,కాంగ్రెస్ ప్రభుత్వం సేవాలాల్ గుడి మెరమాయాడీ గుడి కట్టియాలని,బంజారా గిరిజన సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు సపావట్ మహేందర్ నాయక్ అన్నారు.ఆదివారం రోజున సపావట్ తండాలో మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో పూజారి సపావట్ వెంకటేశ్వర్లు అధ్యక్షత రాజయోగి మహా తపస్వి ధర్మ గురు సంత్ శ్రీ రాంరావ్ మహారాజ్ గారి 89వ జయంతి వేడుకలు ఘనంగా జరిపించారు.ఈ సందర్భంగా మహేందర్ నాయక్ మాట్లాడుతూ..ప్రతి గిరిజన తండాలో గుడి కట్టించి ఇవ్వాలని,రానున్న తీజ్ పండుగ 8/ఆగస్టు 2024 రోజును అధికారకంగా సెలవు దినం ఇవ్వాలని, తీజ్ పండుగకు ప్రభుత్వం నుంచి ప్రతి తండాకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీమ్సాగర్ నాయక్ సతిమణి భూలక్ష్మి,కిషన్ నాయక్,హనుము నాయక్,వీరన్న నాయక్,శ్రీను నాయక్,రాహుల్ నాయక్,సైనివాస్ నాయక్,తదితరులు తండా వాసులు పాల్గొన్నారు

# రోడ్డుపై నాట్లు వేసి నిరసన



* శంకుస్థాపనలకే పరిమితమైన రోడ్లు.
* ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించాలి.
* రోడ్డు పనులు ప్రారంభించాలి.
* ఎం.సి.పీ. ఐ (యు)పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుగులోతు అరుణ్ నాయక్ డిమాండ్.

**రాయపర్తి మండలం జూలై 21 ప్రజాజ్యోతి:** రాయపర్తి మండలంలోని జయరాంతండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి సుక్య తండా నుండి జయరామ్ తండా వరకు ఉన్న ప్రధాన రహదారి పనులు ఇప్పటివరకు ప్రారంభించకపోవడం తో తండాలో ఉన్న రోడ్డుమీద వర్షపు నీళ్ళు ఆగి, వాహనాదారులకు, వృద్ధులకు ,మహిళలకు గ్రామస్తులు చాలామంది జారి పడటం జరిగింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించటం, ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం ఇవన్నీ తండా ప్రజలకు తలనొప్పిగా రోజురోజుకీ మారుతున్నాయి. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించి తండా ప్రజలకు ఇబ్బందుల బారి న పడకుండా విముక్తి కలిగించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.మొత్తం బురదమయమైన రోడ్డు పై ఆదివారం నాట్లు వేసి నిరసన తెలిపారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి రోడ్డు పనుల మీద దృష్టి సారించాలని అన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి కూడా సిద్ధమైతామని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు బాదావత్ బొజ్జ నాయక్, అమ్రూ నాయక్, బాదావత్ రమేష్, బదావత్ శ్రీను, సుమన్, సురేష్, రమేష్ సోముల, బాదావత్ లచ్చ, గణేష ,బుజ్జి, బాదావత్ జూబ్లీ, బాదావత్ వినోద, బాదావత్ భారతి, పద్మ, యాకుబ్, పన్య, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య (పట్టణ) మ్యూచువల్ ఎయిడెడ్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీకి త్వరలో ఎన్నికలు

- సర్వసభ్య సమావేశంలో సభ్యుల తీర్మానం
- ఫైవ్ మెన్ కమిటీ ఏర్పాటు
- కొత్త కార్యవర్గం ఎన్నిక తర్వాత సమస్యల పరిష్కారానికి కృషి




**వరంగల్ సిటీ, జూలై21 (ప్రజాజ్యోతి)** వరంగల్ ఆర్యవైశ్య (పట్టణ) మ్యూచువల్ ఎయిడెడ్ హౌసింగ్ కో- ఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఆదివారం నగరంలోని రామన్నపేటలో గల ఆర్యవైశ్య సత్రంలో నిర్వహించారు. ఇట్టి సమావేశంలో సుమారు 150 మంది సభ్యులు పాల్గొన్నారు. సొసైటీలో గల పెద్ద మనుషుల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో గోల్డెన్ వాసవి సిటీ మరియపురం, బొల్లి కుంట ఫేస్-1, ఫేస్-2 కి సంబంధించిన సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి కమిటీ అధ్యక్షుడు గుండా ప్రకాష్ రావు 2012సం. నుండి ఇప్పటి వరకు సంఘం సొసైటీకి ఎన్నికలు నిర్వహించలేదు. అలాగే సభ్యుల సర్వసభ్య సమావేశం కూడా ఏర్పాటు చేయలేదు. సొసైటీ సంబంధించిన లావాదేవీలను వెల్లడించడం లేదు. కావున ప్రస్తుతం ఉన్న కమిటీని రద్దు పరచి కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగా జిల్లా సహకార సంస్థ అధికారుల సహకారంతో త్వరలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి ఎన్నికల ప్రక్రియ చేపట్టి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించారు. అందుకోసం 5గురు సభ్యులతో కూడిన ఫైవ్ మెన్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హౌసింగ్ సొసైటీ బొల్లికుంట ఫేస్-2 లో పూర్తి డబ్బులు చెల్లించిన వారికి ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు చేయలేదని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాట్లలో లే అవుట్ నిబంధనల ప్రకారం అంతర్గత రోడ్లు,డ్రైనేజీలు, వాటర్ ట్యాంక్,వీధి దీపాలు వంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో అక్కడ నివాసాలు ఏర్పరచుకోవడానికి అనువైనటువంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరికి రిజిస్ట్రేషన్ లో ఉన్న భూమి కంటే అక్కడ తక్కువ స్థలం ఉందని, తమకు న్యాయం జరగాలని కోరారు. అంతేకాకుండా కుడా కు మార్ట్ గేజ్ లో ఉన్న దాన్ని కూడా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించినట్లు పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు త్వరలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఫైమన్ కమిటీ తెలిపింది. ఈ సమావేశంలో వేణుశెట్టి సదా కుమార్, రవ్వ ఓం ప్రకాష్, గుండా సంతోష్ కుమార్, కూరగాయల రవీందర్, నిర్మల, కళా రాజేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తోట పూర్ణచందర్, యాద వేణుగోపాల్, యాద విద్యాసాగర్, త్రిపురాధి రాణి, చందుపట్ల మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

## భారత నాస్తిక సమాజం 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



*చార్వాక-కేంద్ర కమిటీ సభ్యులు, భారత నాస్తిక సమాజం.

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 21.** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజు స్మారక భవనం నందు భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభల గోడ ప్రతిని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు,సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నేషనల్ కోఆర్డినేటర్ చార్వాక మరియు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 52 సంవత్సరాలుగా భారత నాస్తిక సమాజం ,( బా.నా స) సమాజంలో ఉన్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా, కులమత మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిందని భారత నాస్తిక సమాజం నిర్వహించే సాంస్కృతిక విప్లవ పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని, ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకొని శాస్త్రీయ సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలనీ పిలుపునిచ్చారు. దొంగ బాబాలు, దొంగ స్వామీజీలు చేస్తున్న మోసాల వల్ల ప్రజలు ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా నష్టపోతున్నారని అటువంటి వారిని నమ్మొద్దని అన్నారు. ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ ఘటనలో బోలే బాబా నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమంలో బోలె బాబా కారు వెళ్లిన ప్రదేశంలో ఉన్న మట్టిని సేకరించడానికి ప్రజలందరూ ఒక్కసారిగా రావడంతో జరిగిన తొక్కిసలాటలో 121 మంది చనిపోయిన ఘటన సమాజంలో మూఢనమ్మకాలు ప్రజలు ఏ విధంగా విశ్వసిస్తున్నారో చెప్పేందుకు నిదర్శనం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకువచ్చి చట్టసభల్లో ఆమోదింపజేసి పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాటి చార్వాకుల నుండి నేటి గౌరీ లంకేష్,కల్బుర్గి,దభోల్కర్,పన్సారే వరకు ఎంతోమంది మత ఉన్మాదానికి,బలైపోయారన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాల వల్ల చనిపోయిన వారి కంటే మతం పేరుతో జరిగిన అల్లర్లలో చనిపోయిన వారే ఎక్కువ అని అన్నారు. మనదేశంలో కులం, మతం పేరుతో రాజకీయం చేస్తూ ప్రజలను విడదీసి వారిలో విష బీజాలను నాటుతున్న రాజకీయ పార్టీలను, వారి రాజకీయాలను ప్రజలే తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజల్లో ఉన్న అశాస్త్రీయ భావాలైన జ్యోతిష్యము, వాస్తు పేరుతో కొంతమంది బాబాలు స్వామీజీలు మోసం చేస్తున్నారని అటువంటి వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని అన్నారు. నేటికీ సమాజంలో మంత్రాలు మహిమలు ఉన్నాయని దయ్యం భూతం వంటి నమ్మకాలు ఇంకా ప్రజలు విశ్వసిస్తున్నారని చేతబడి బాణమతి పేరుతో జరిగే మోసాలకు అమాయక ప్రజలు నమ్మి మోసపోతున్నారని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం గ్రామాల్లో, గూడాల్లో, తండాల్లో, పట్టణాల్లో సైతం మూఢనమ్మకాల నిర్మూలన సభలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో TSUS రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న, AIFTU రాష్ట్రఅధ్యక్షులు రాములురాష్ట్ర కార్యదర్శి పోషమల్లు, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జైపాల్ సింగ్,వేరేటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

**శాయంపేట జూలై 21 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని అతి పురాతనమైన మత్స్యగిరి స్వామి దేవాలయంలోని సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం కలశాలలో పాలు పెరుగు తేనె నెయ్యి పంచామృతాలతో దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు సాయిబాబాకు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం శ్రీ సాయి సేవా సమితి పరపతి సంఘం ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కందగట్ల రవి మాజీ ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ కుసుమ శరత్ గన్ను వేణు కొండబత్తుల ప్రకాష్ వినుకొండ శంకరాచారి మార్త సుమన్ ఆనంద్ రతన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

* ఎస్సై ప్రమోద్ కుమార్,




**శాయంపేట జూలై 21 ప్రజా జ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై ప్రమోద్ కుమార్ అన్నారు.చెరువుల నిండి వాగులు వంకలు పొరలే అవకాశం ఉన్న కారణంగా, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. అత్యవసర సమయానికే తప్ప బయటకి రావద్దని హెచ్చరించారు.వర్షానికి తడిసి ఉన్న కరెంటు పోల్స్ ను తాకరాదు,ప్రయాణించే రోడ్లపై వరదలు పోతుంటే వాటిని దాటడానికి ప్రయత్నించకూడదు అన్నారు.పశువుల కాపరులు వీలైనంతవరకు వర్షం తగ్గే వరకు పశువులను మేపడానికి వెళ్లకూడదు అన్నారు. శిధిలా వ్యవస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న వారు ఖాళీ చేయాలి వర్షాల వల్ల ఇంకా ఏవైనా ఇబ్బందికర పరిస్తితులు ఏర్పడితే వెంటనే పోలీసు, రెవెన్యూ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లకు సమాచారం అందించి తక్షణ సహాయం పొందగలని తెలిపారు.

## ఐనవోలు దేవస్థానంలో అర్చకులు పదవి విరమణ పొందిన అధికారికి సన్మానం



**వర్ధన్నపేట, జులై 21(ప్రజా జ్యోతి):** అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు ఆదివారం గురుపూజోత్సవం సందర్భంగా దేవాలయ ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ ని మరియు పూర్వం ఈ దేవాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసి ఉప కమిషనర్ గా పదవి విరమణ పొందిన ఆర్.జ్ఞానదేవ రెడ్డి ని దేవాలయ కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్ వేద పారాయణ దారులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్, వినాయక జోషి ,ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ శర్మ అర్చకులు నరేష్ శర్మ ,దేవేందర్ అర్చక సిబ్బంది అద్దంకి కిరణ్ కుమార్ పాల్గొన్నారు...

## గురుపౌర్ణమి వేడుకలల్లో ఎమ్మెల్యే

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, జూలై 21.** ఆదివారం రోజున గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి పట్టణం టీ-2 క్వార్టర్స్ లోని సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు -పద్మ(గణపురం జడ్పీటీసీ) దంపతులుపాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. దర్శనం చేసుకున్న అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ.మానవులంతా సత్యం, ధ్యానం, ధర్మంతో కూడిన జీవన గమ్యాన్ని ఏర్పరుచుకోవాలని కోరారు. వేద వ్యాసుడి ఉపదేశాన్ని పాటించాలని సూచించారు. అదేవిధంగా, గురువుల పట్ల శిష్యులు అమితమైన గౌరవంతో మెలగాలని అన్నారు. అనంతరం భూపాలపల్లి టీ-2 క్వార్టర్స్ లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని, అన్నదానం చేశారు. ఈ గురు పౌర్ణమి వేడుకలల్లో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శిరుప అనిల్, సజ్జనపు స్వామి, దాట్ల శ్రీనివాస్ మరియు జిల్లా నాయకులు సాంబమూర్తి చల్లూరి మధు, తదితరులు పాల్గొన్నారు .





## అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మహా అన్నదానం

**వరంగల్ సిటీ,జూలై21 (ప్రజాజ్యోతి)** గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా నగరంలోని 43వ డివిజన్ సాయి నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ఆలయ పూజారి కొండపాక రామ్మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయిబాబాకు అభిషేకా లు, ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాలనీల డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కర్నె రవీందర్ మరియు కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..!

-అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు
-గీసుగొండ సిఐ జి.బాబులాల్



**సంగెం,గీసుగొండ(ప్రజాజ్యోతి):** మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని,అత్యవసరమైతే తప్ప ఇండ్లలోంచి ఎవరు బయటకు రావద్దని గీసుగొండ సిఐ జి.బాబులాల్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీస్ సహాయం పొందాలన్నారు.ప్రజలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని,ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు,చెరువుల వద్దకు వెళ్ళవద్దన్నారు.చెట్ల కింద,పాడైన భవనాల కింద,శిధిలావస్థల్లో ఉన్న భవనాల్లో ఉండకూడదన్నారు.విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్లు ముట్టుకోవద్దన్నారు.ఎవ్వరు కూడా ఎట్టి పరిస్థితుల్లో చేపల వేటకు వెళ్లకూడదని సిఐ జి.బాబులాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మెట్టుపల్లి భాస్కర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుని అండగా ఉంటాం..!

* సంగెం మండల టాటా మ్యాజిక్&ఆటో యూనియన్ సభ్యులు



**సంగెం,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన టాటా మ్యాజిక్ డ్రైవర్ మెట్టుపల్లి భాస్కర్ ఇటీవల మార్నిగ్ వాకింగ్ చేస్తు రైల్వే గేటు దాటుతుండగా రైలు డికొని మృతి చెందిన విష యం తెలిసిందే...కాగా విషయం తెలుసుకున్న టాటా మ్యాజి క్&ఆటో యూనియన్ సభ్యులు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చి ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునుకుంట్ల దామోదర్,నల్లతీగల రవి,కడ్దూరి సురేందర్,పా రం రాజు,గుండేటి ఎల్లయ్య,కావటి రాజు,వాసం సతీష్, శంకర్, సుధీర్, భాస్కర్, యాకయ్య, కుమార్,మల్లేష్,యూనియన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## మామునూరులో బోనాల పండుగకు హాజరైన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ సిటీ,జూలై21 (ప్రజాజ్యోతి)** గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని మామునూరు టి.జీ.ఎస్.పీ 4వ పోలీస్ బెటాలియన్ పరిధిలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో జరుగుతున్న బోనాల పండుగకు ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదుల అరుణ విక్టర్, 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ రావు, మండల అధ్యక్షులు జన్ను గణేష్, వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కోఆర్డినేటర్ పోలేపాక అశోక్, మన్నె బాబురావు, వర్ధన్నపేట మాజీ జడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటు వలీ, ఐనవోలు కంటెస్టెడ్ జెడ్పిటిసి పోలపల్లి బుచ్చిరెడ్డి,కొమురెల్లి యాదవ్, చెవ్వా శివరామకృష్ణా, సుధాకర్ రావు, శివకుమార్, మన్నె హరీష్, విక్రమ్ తో పాటు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### గురు పౌర్ణమి సందర్భంగా గురువుల జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకుంటూ సన్మానించిన సామాజిక కార్యకర్తలు

**వర్ధన్నపేట, జులై 21(ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువుల యొక్క జ్ఞాపకాన్ని గుర్తుతెచ్చుకునీ గురువులను సన్మానించడం జరిగింది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అని తల్లి, తండ్రి తర్వాత, దైవ సమానులు గురువు, సమాజాన్ని సరైన మార్గంలో నడిపించే దైవ సమానులు గురువులేనని. అలాంటి గురువులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పెంచికాల కుమారస్వామి, రాయపురం కుమారస్వామి, ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న, అనుమాస ప్రేమ్ ప్రసాద్, నకరకంటి రవీందర్, ఆబర్ల సాయిలు, శ్రీనివాస్,గణేష్, శివ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల షిరిడి సాయిబాబా ఆలయంలో హరే రామ హరే కృష్ణ సంకీర్తనా

యాదాద్రి భువనగిరి గుండాల జూలై 21 (ప్రజా జ్యోతి) జిల్లా ప్రతినిధి: గుండాల మండలంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం ప్రారంభమైన హరే రామ హరే కృష్ణ సంకీర్తన 24 గంటలు ఆదివారం ఉదయం 10 గంటలకు పూర్తయిన సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన భక్త బృందం నిర్మల,మాసానిపల్లి, రామారం, గుండాల, గంగాపురం, పాచిల్ల, గ్రామాలకు సంబంధించిన భక్తులు ఆలయంలో



హరే రామ హరే కృష్ణ సంకీర్తన 24 గంటలు కీర్తనలు చేసి స్వామివారి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జై కృష్ణయ్య, సిద్దారెడ్డి,ఆవుల సురేందర్, సుధగాని రామచంద్రు, పొడిచేటి వెంకన్న, శ్యామ్ శెట్టి శ్రీనివాస్, బజ్జూరి నాగరాజు, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, అనిల్ శర్మ, సాయి శర్మ, బంగారోజు ఉపేంద్రచారి, నర్సిరెడ్డి, బుక్క బాల్ లింగం, ఎలికట్టి సోమయ్య, వీరలక్ష్మి, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమల్లో జాప్యం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ:

### నియోజకవర్గ ఇన్చార్జి చల్ల శ్రీలతరెడ్డి

హుజూర్ నగర్ జూలై 21(ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ హామీల అమల్లో జాప్యం చేస్తూ కాలయాపన చేస్తున్నదనీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. ఆదివారం బారతీయ జనతా పార్టీ పట్టణ స్థాయి కార్యవర్గ సమావేశాన్ని పట్టణ పార్టీ కార్యాలయంలో



నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకురాలు, హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి చల్ల శ్రీలత రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణాలో 17 సీట్లకు గాను 8 సీట్లను గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి సమానంగా నిలిపిన తెలంగాణ ప్రజలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గనికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేస్తూ కాలయ పనిచేస్తుందని అన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, గుండా గోపి, కంటూ నాగరాజు, మేళ్లచెరువు లక్ష్మణ్, నాగేంద్ర చారి, బత్తుల ఉపేందర్, సాధన నాగరాజు, పులి నరసింహారావు, సిసింద్రీ, పురాణం గోపి, నాగేశ్వరరావు, విజయ్, బలవంత సింగ్, సాయి, సతీష్, కోటయ్య చారి, మట్టయ్య, వెంకయ్యతదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -పీహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఇజరాత్ ఉన్నిసా

నాంపల్లి,జులై,21(ప్రజా జ్యోతి): వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇజరాత్ ఉన్నిసా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని



చల్లవానీకుంట గ్రామాన్ని పరిశీలించి, ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. రోగులకు ఉచిత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి ఆవరణలోని డ్రమ్ములు, కుండలలో ఎక్కువ మురికి నీరు గాని వర్షపు నీరుగాని ఉండకుండా చూసుకోవాలని అన్నారు. వర్షపు నీళ్లు ఎక్కడైతే ఎక్కువగా నిల్వ ఉంటాయో ఆ నీళ్లలో లార్వా అభివృద్ధి చెంది దోమలు వ్యాప్తి చెందుతాయని, దాని వలన డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు, వ్యాధులు వస్తాయని తెలిపారు. గ్రామపంచాయతీ నీళ్లలో ఎక్కడ కలుషిత కాకుండా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ డాక్టర్ దువ్వా నవీన్, శ్రీధర్, ఏఎన్ఎం పార్వతి, ఆశ వర్కర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని వర్షం పట్ల ప్రజల ప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో శేషు కుమార్

తుంగతుర్తి జులై 21 (ప్రజా జ్యోతి)



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాల నుంచి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శేషు కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన సిబ్బందిని అప్రమత్తం చేసి,మండల ప్రజలకు పలు సూచనలు చేస్తూ... ముసురు వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసాల్లో ఉ ండేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులు మత్తడి పోసే టైం లో ప్రజలు చాపల కోసమని నీటిలోకి దిగకూడదని, ప్రజలు నీటితో ఎలాంటి సాహసం చేయకూడదన్నారు. చెరువు కట్టలు తెగిన, చెట్లు పడిపోయిన, కరెంటు స్తంభాలు కూలిపోయిన, శిథిలావస్థ లో ఉన్న ఇండ్లు కూలిపోయిన వెంటనే పోలీసు వారికి మరియు అందుబాటులో ఉన్న సంబంధిత అధికారులకు తెలియపరచవలనని అన్నారు.

# ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు ..

నడిగూడెం, జులై 21, ప్రజా జ్యోతి: స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారము గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయము కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అభిషేకాలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం బాబా వారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. తెలుగు ఉపన్యాసకులు శ్రీపాద రామచంద్రయ్య సత్సంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురు పూర్ణిమ ప్రాధాన్యతను తెలియజేశారు. సాయిబాబా జీవిత చరిత్రను వివరించారు. సాయి నామకరణము ఎలా జరిగిందో భక్తులకు తెలియజేసి అందరి ప్రశంసలను పొందారు. విశ్వంలో గురువుకు మించిన వారు లేరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను కలిగి ఉండాలని సూచించారు. రామచంద్రయ్య ప్రవచనాలు అందరిని ఆకర్షించాయి. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు దోరేపల్లి శ్రీనివాసరావు కూడా గురు పూర్ణిమ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి సేవా సమితి సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను చేపట్టారు. తీర్థ ప్రసాదాల వినియోగం అనంతరం అన్నప్రసాద వితరణతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో సాయి సేవా



సమితి అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యపై బిజెపి మాట్లాడడం హాస్యాస్పదం - సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

మిర్యాలగూడ,జులై 21, ( ప్రజా జ్యోతి ): దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పగిస్తూ లక్షలాదిమంది ఉద్యోగులను



నిరుద్యోగులుగా మార్చిన బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నల్గొండ సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో సిపిఐ మండల నిర్మాణ మహాసభ జరిగింది. సమావేశంలో సత్యం మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి కేవలం కాళేశ్వరం ప్రాజెక్టును చూపెట్టి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టి అభాసు పాలయ్యాడన్నారు.
మహిళా బిల్లు అమలుకు కృషి చేయడంతో పాటు కుల గణన రిజర్వేషన్ చేపట్టాలన్నారు. నల్గొండ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నారని వారు పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నల్గొండ జిల్లాలో ఎస్ ఎల్ బి సి టన్నెల్, చర్లగూడెం రిజర్వాయర్ లిఫ్ట్ లను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో పేదలకు ఉపయోగపడే అంశాలపై చర్చలు జరపడంతో పాటు ఇండ్ల స్థలాల మంజూరు,రేషన్ కార్డుల మంజూరు, పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ సయీద్, ఏఐటీయూసీ నాయకురాలు బంటు రాజేశ్వరి,దాసర్ల దుర్గమ్మ,ఎర్రబోతు పద్మ, ఎస్.కె షమీం,రేణుక,రహిమా,సుజాత, రామలింగం,యాదగిరి,భిక్షం, వల్లంపట్ల శ్యామ్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి కోమటిరెడ్డి

భువనగిరి,జులై 21 (ప్రజాజ్యోతి)
సామాజిక మాధ్యమం ద్వారా సమాచారం తెలుసుకొని నిరుపేద,కుటుంబాన్ని ఆదుకున్న,తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,మరియు సినీ ఆటోగ్రాఫీ శాఖమాత్యులు శ్రీ



కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పట్టణ 23వ ఇందిరానగర్ కు చెందిన దినసరి,కూలీ పెయింటర్ గతవారం జెర్రిపోతుల మల్లేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో,వారిద్దరి పిల్లలు అనాథలుగా,మారడంతో ఇట్టి సమాచారాన్ని 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ద్వారా,ఆరాతీసి వెంటనే స్పందించి,కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి,లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పిసిసి,ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,నిరుపేద కుటుంబాన్ని,ఉదార స్వభావం తో ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆదుకున్న కోమటిరెడ్డి కి భువనగిరి పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్,బర్రె జహంగీర్ జిల్లా,కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం,అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,బుషపాక బిక్షపతి తోట,మహేందర్ మాటూరు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు లో షాక్ సర్క్యూట్ తో పాడి గేదె మృతి.

రాజపేట, జూలై 21(ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన రైతు గంగు సుమతికి చెందిన పాడి గేదె విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో. రైతు తన వ్యవసాయ బావి వద్ద పాడి గేదని వదలగా ఆదివారం రోజు 9.30 గంటల సమయంలో రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ వైరు తగలడంతో సుమారు 1,20,000 రూపాయల పాడి గేదె షాక్ సర్క్యూట్ తో మృతి చెందిందని రైతు గంగు సుమతి ఆవేదన వ్యక్తంచేశారు. నిర్లక్ష్యము గా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరారు.



## ఘనంగా శ్రీసాయి బృందావనంలో గురుపౌర్ణమి వేడుకలు

### శ్రీ సాయిబాబా దర్శనంకై పోటెత్తిన భక్తులు

భూదాన్ పోచంపల్లి, జులై 21 (ప్రజాజ్యోతి)
మండలంలోని దేశముఖి గ్రామంలో శ్రీ సాయి బృందావనం క్షేత్రంలో ఆలయ చైర్మన్ ఘంట నారాయణ స్వామి గురూజీ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం పూలమాలలతో అలంకరించి ముస్తాబు చేశారు. గురుపూర్ణమి సందర్భంగా





సాయిబాబా, సాయి బృందావనం, శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి, శ్రీ నరసింహ సరస్వతి స్వామి, శ్రీ మాణిక్ ప్రభు స్వామికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఘంట నారాయణ స్వామి గురూజీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురువుల మార్గదర్శకం లోనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుంది-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### యోగా గురువుకు ఘన సన్మానం

మిర్యాలగూడ, జులై 21,( ప్రజా జ్యోతి ): అత్యున్నత సమాజ నిర్మాణం గురువుల మార్గదర్శకంలోనే సాధ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) అన్నారు. వ్యాస పూర్ణిమ సందర్భంగా ఆదివారం యోగా క్లబ్ లో యోగా గురువు చీదళ్ళ వెంకటేశ్వర్లు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన



ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సృష్టి స్థితి, లయలకు కారకులైన త్రిమూర్తుల కన్నా, పరబ్రహ్మ రూపాన్ని ధరించిన గురువే అత్యుత్తముడని అన్నారు. అందుకే గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వరః అన్నారని, అలాంటి గురువుల బోధలు విన్నవారు జీవితంలో అత్యుత్తమ స్థానానికి చేరుకుంటారని అన్నారు. మనిషిలో ఉన్న చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగులు నింపేవారు గురువులే అని అన్నారు. అలాంటి గురు పరంపరకు ప్రతి ఒక్కరూ ఆధీనులై ఉండాలన్నారు. గురువు అనే వారు లేకపోతే సమాజం గాడి తప్పుతుందని అన్నారు. సత్కరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, నాగేశ్వరరావు,రాజేందర్, పంతులునాయక్, కోలా సైదులు, గుడిపాటి కోటయ్య, రాపోలు పరమేష్, కంచర్ల వెంకటేశ్వర్లు, ప్రసాద్,మక్ల, భాషా నాయక్, అంజిరెడ్డి, మహేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఓరుగంటి శ్రీనివాస్ నియామకం

తుంగతుర్తి జులై 21 (ప్రజా జ్యోతి)



డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి శ్రీనివాస్ నియామకమయ్యారు. ఈ మేరకు యూనియన్ జాతీయ అధ్యక్షులు మాసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్, రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్ ను నియమిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కృష్ణారెడ్డికి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి విషయంలో ముందుండి పాత్రికేయుల సమస్యలపై పోరాడుతానని, యూనియన్ మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయినా సందర్భంగా తుంగతుర్తి మండల సహసర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్

తుంగతుర్తి జులై 21 (ప్రజా జ్యోతి)
గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మలేరియా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తుంగతుర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ అన్నారు. ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన



మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్తో క్లోరినేషన్ చేయాలన్నారు. తుంగతుర్తి ఏరియా ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరమన్నారు.

## చిలుకూరులో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

చిలుకూరు జులై 21 (ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలోని చిలుకూరు గ్రామంలో కట్ట కమ్మ గూడెం రోడ్డులో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని సాయిబాబా వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబా కి ఉదయం ఓంకారం సుప్రభాతం నగర సంకీర్తన స్వామి వారి కి అభిషేకము ప్రత్యేక పూజలు ,పల్లకి సేవ నిర్వహించి వివిధ



పూలమాలలతో అలంకరించి ఘనంగా హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్త సంవత్సరం ఆషాడం శుద్ధ పౌర్ణమి నాడు వచ్చే గురు పౌర్ణమి వేడుకలు చిలుకూరు దేవాలయాల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు . ప్రత్యేక పూజల అనంతరం సాయిబాబా కమిటీ నిర్వాహకులు స్వామి వెంకటేశ్వరరావు దంపతులు, కట్టెకోల నరసింహారావు దంపతులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, కట్టెకోల చంద్రయ్య, చేపూరి గోపయ్య, కొడారు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కిష్టారాంపల్లి, చర్లగూడెం ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### -సీపీఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి,జులై,21(ప్రజాజ్యోతి): కిష్టారాంపల్లి, చర్లగూడెం ప్రాజెక్ట్ పనులు అధిక నిధులు కేటాయించి త్వరితగతన పూర్తి చేయాలని, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సీపీఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులను




అధిక నిధులు కేటాయించి పూర్తిచేసి రైతులకు త్రాగు,సాగుకు నీరు అందించాలని,లేనియెడల సీపీఎం పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఈనెల 23న నాంపల్లి మండలంలోని కిష్టారాంపల్లి ప్రాజెక్టు, మర్రిగూడ మండలంలోని చర్లగూడెం ప్రాజెక్టు పనుల పరిశీలనకు సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,సీపీఎం జిల్లా బృందం నాయకులు పర్యటించనున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు, రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, వార్షికోత్సవ కమిటీ లింగం,తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా గురుజాల విన్ సెంట్

యాదాద్రి భువనగిరి... జులై 21 (ప్రజా జ్యోతి).... జిల్లా ప్రతినిధి
జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ చేతుల మీద జిల్లా మైనార్టీ అధ్యక్షులుగా గురజాల విన్సెంట్ కు కాపీని అందజేసినారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పోలిశెట్టి మార్కు, కాటా సలోమాన్, మాదాను జోసెఫ్, పోలిశెట్టి అమృతయ్య, బంధనాదం స్లీవ రాజు, కాటా అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## జిల్లాస్థాయి తైక్వాండో క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

- క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నత స్థానాలకి ఎదగాలి
- తైక్వాండో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్





**నిజామాబాద్, జులై 21 ప్రజా జ్యోతి (బ్యూరో):** జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఆదివారం నిజామాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ధర్పల్లి మాజీ జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ బహుమతులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని,గెలుపోటములు సహజమని,ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నతస్థానాలకు ఎదగాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ మనోజ్ మాస్టర్, కోశాధికారి వెంకట్ రమణ గౌడ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతం





**సిరికొండ,జులై 21 ప్రజా జ్యోతి (ప్రతినిధి):** మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతం నిర్వహించడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు బండారి నరేష్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. రైతులకు పుష్కలంగా వర్షాలు కురిసి వారి ధాన్యా బాండాగారాలు నిండాలని గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో సత్యనారాయణ వ్రతం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీకాంత్ పంతులు, భక్తులు బండారి నరేష్,సాయిలు, ప్రవీణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు



**ఆర్మూర్,బాల్కొండ, జూలై 21 ప్రజా జ్యోతి, కమ్మర్పల్లి** మండలంలోని ఉప్లూర్ లో శ్రీ షిరిడి సాయి ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని బాబా విగ్రహానికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణభిషేకం, విశేషపంచామృత అభిషేకము, కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ బాబా ఉత్సవ విగ్రహంతో పల్లకి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ గడ్డం విద్యాసాగర్ రెడ్డి-పద్మావతి గారి కుమారుడు గడ్డం రాజేష్ రెడ్డి సహకారంతో ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నందగిరి దయానంద్, పోలేపల్లి లచ్చయ్య, బద్దం గంగారెడ్డి, యెనుగందుల శశిధర్, పసుపుల రాజేందర్, పోతు మురళి, పోతు గణేష్, పెంబర్తి నరేష్ కుమార్, సాయి భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## దాశరథి జీవితం కవులు కళాకారులకు ప్రజలకు స్ఫూర్తి

- ప్రజా వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న





**నిజామాబాద్, జులై 21 ప్రజా జ్యోతి (బ్యూరో):** ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య స్ఫూర్తితో మెరుగైన సమాజం కోసం అడుగులు వేయాలని, ప్రజావాగ్గేయకారుడు, ఎమ్మెల్సీకవులు, కళాకారులకు పిలుపునిచ్చారు.దాశరథి కృష్ణమాచార్య 99వ జయంతి సభను నిజామాబాద్ నగరంలో ఆదివారం టీఎన్జీవస్ భవనములో సిర్పలింగయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభలో ప్రజావాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న పాల్గొని ప్రసంగిస్తూ, దాశరథి కృష్ణమాచార్య నిజాం నిరాంకుశ పాలన, రజాకారుల ఆకృత్యాలకు బలవుతున్న తెలంగాణను చూసి చలించిన దాశరథి మన ప్రాంత ప్రజల కోసం గొంతువిప్పారనీ,తన రచనల ద్వారానే ఊరూరా తిరిగి ప్రజల్లో చైతన్యం రగిలించారనీ ఆయన అన్నారు. తెలంగాణ పోరాటానికి వేగుచుక్క గా నిలిచిన దాశరథి కృష్ణమాచార్య 1925 జులై 22న మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరులో పుట్టారని ,చిన్నప్పటినుంచే రచనలు చేసిన ఆయన నిరంకుశ పాలనపై కన్నెర్ర చేశారని ఆయన అన్నారు.టీచర్ గా, పంచాయతీ ఇన్స్పెక్టర్ ఆలిండియా రేడియో ప్రయోక్త గా ఉద్యోగాలు చేసిన దాశరథి అనేక ప్రక్రియల్లో రచన వ్యాసం కొనసాగించారనీ ఆయన తెలిపారు. వందలాది సినిమాలకు పాటలు రాశారనీ ఆయన తెలిపారు. ఉర్దూలో ఉన్న గాలిబ్ గజల్లను తెలుగులో అనువాదించారనీ ఆయన తెలిపారు. మానవ పరిమాణాన్ని కళ్ళకు కట్టినట్టు వర్ణించిన "ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడ బాణాల మెంతో "అన్న గేయం తెలుగులో ఎంతగానో ప్రాచుర్యం పొందిందనీ ఆయన అన్నారు.తన రచనలకు గాను ఎన్నో అవార్డులు బహుమతులు అందుకున్న దాశరథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్థాన కవిగా కూడా కొనసాగారు. అక్షయ శిఖరమని ఆయన అన్నారు. అనంతరం కళాకారులతో ఆటపాట కార్యక్రమం కొనసాగింది.ఈ కార్యక్రమంలో దాశరథి జయంతి నిర్వహణ కమిటీ నాయకులు కవి దారం గంగాధర్, దాసు, ఇందూరు సాయిబాబా, శ్రీనివాస్ ఆర్య, చంద్రశేఖర్, కళాకారులు అష్టగంగాధర్, ఆర్టీసీ శ్రీనివాస్, లయోల సాయిలు, సురేష్ బాబు, అబ్దుల్, ఎస్ రంజిత్,కామినేని రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## మెండోర మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్





**ఆర్మూర్ /బాల్కొండ, జూలై 21,ప్రజా జ్యోతి** మండల కేంద్రానికి చెందిన వడ్ల రవి క్యాన్సర్ తో మరణించారు. అలాగే మంగలి రాజు వాళ్ళ అమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఈరోజు ఇరు కుటుంబాల సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలపడం జరిగింది. అలాగే వెల్కటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అనంత్ వాళ్ళ అమ్మ సా ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలపడం జరిగింది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉత్తర ముఖ శివాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





**భీమ్ గల్ :ప్రజా జ్యోతి :జూలై 21 :** భీమ్ గల్ మండలంలోని ఆయా గ్రామాలలో గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువుల పూజోత్సవ కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాబానగర్ లోఉత్తరముఖ శివాలయం శ్రీ శ్రీ గంగానంద్ మహారాజ్ ఆశ్రమంలో ఉదయం నుండి వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకొని పూజ, యజ్ఞం కార్యక్రమాలను నిర్వహించి అనంతరం గురువులకు పాదాపూజా జరిపి, భక్తిగితాలు ఆలపించారు. ఆశ్రమ ప్రాణంగాణామంతా కీర్తనలతో మారుమ్రోగింది.. అనంతరం ఆశ్రమంలో భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , ఆశ్రమ నిర్వాకులు, దేవుడు రాజన్న, యమున, ఆలయ కమిటీ సభ్యులు, తోట రాజ గంగారాం, రాజన్న, సుమంగళి శ్రీనివాస్, హరి కృష్ణ, సుదర్శన్,గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక




**ఆర్మూర్,, జూలై 21, ప్రజా జ్యోతి** భీంగల్ మండలం కుప్కల్ గ్రామానికి చెందిన మాజీ భీంగల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ గుణ్ వీర్ రెడ్డి ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ఆకర్షితులై,నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో ప్రజాసేవ చేయడానికి కాంగ్రెస్ పార్టిలో చేరుతున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పచ్చల నడుకుల గ్రామంలో రుణమాఫీ సంబరాలు





**బాల్కొండ,జూలై 21,ప్రజా జ్యోతి** నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పచ్చల నడుకుల గ్రామంలో గ్రామరైతులు, యువకులు, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో సీ.ఎం. రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో టపాసులు కాల్చి, బాలసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తోపాటు, రైతులు, యువ రైతులు, కాంగ్రెస్ నాయకులు సీ.ఎం.రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి గానీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతులకు ఏకకాలం ఏకకాలంలో చేసిన నేత లేదని, సీఎం రేవంత్ రెడ్డి కె ఆ ఘనత సాధించడమే కాకుండా, రైతుల గుండెల్లో నిల్చారని గ్రామ రైతులు యువకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కిసాన్ కేత్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డికి సీ.ఎం. రేవంత్ రెడ్డి తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అందించడం పట్ల అన్వేష్ రెడ్డిని గ్రామ రైతులు, యువ రైతులు, యువకులు, నాయకులు పూలమాలలు వేసి,శాలువలు కప్పి ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ తాను రైతుల కోసం ఉద్యమం చేస్తున్న సమయంలో తనకు పచ్చలనడుకుడ గ్రామస్తులు,ఎస్సీ కాలనీ సంఘ సభ్యులు, తమను పోలీసులు నిర్బంధించిన సమయంలో అన్నం పెట్టి, తనను అక్కున చేర్చుకున్నారని, ఈ గ్రామస్తులను, ఎస్సీ కాలనీ సంఘ సభ్యులను ఎన్నటికీ మర్చిపోలేననిఅన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. పచ్చల నడు నడుకూడ గ్రామంలో గల ఎస్సీ మాదిగ వాడలో నీటి సమస్య ఎద్దడి తీవ్రంగా ఉందని, మాదిగ సంఘ సభ్యులు తమ దృష్టికి తీసుకురావడంతో, వెంటనే నాలుగు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ శాఖ అధ్యక్షులు మోహన్, టక్కరి గంగాధర్,గ్రామస్తులు, రైతులు, యువకులు, ఎస్సీ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన గుంతను పూడ్చిన యువకులను అభినందించిన ఆయా గ్రామాల గ్రామస్తులు, వాహనదారులు



**ఆర్మూర్ ,జూలై 21, ప్రజా జ్యోతి** నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బట్టాపూర్, ఎల్కటూర్ గ్రామాల మధ్య గల రోడ్డుపై ప్రమాదకరమైన భారీ గుంత ఏర్పడింది. వర్షాకాలం కావడంతో ఈ గుంత వలన నిత్యం ప్రయాణించే వాహనదారులు ప్రమాదానికి గురి కాకుండా ముందస్తుగా భట్టాపూర్ యువకులు కాంక్రీట్ సిమెంట్ కలిపి గుంతను పూడ్చివేశారు. గతంలో ఈ గుంత వలన ఎందరో ప్రమాదానికి గురయ్యారని, ఈ సారి వర్షాకాలంలో ప్రమాదానికి గురి కాకుండా ముందస్తుగా గుంతను పూడ్చి వేసినట్లు బట్టాపూర్ గ్రామ యువకులు తెలిపారు. దీంతో బట్ట పూర్, ఎల్కటూర్ గ్రామస్తులు, రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు సైతం యువత చేసిన పనికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు దయానంద నాయక్, భూషణ వేణి గంగాధర్ యాదవ్, నరసయ్య యాదవ్, అశోక్, కుందేలభూమేష్, మనోజ్, రమేష్ గౌడ్, ఇమామ్, నూకల గంగాధర్, కాటిపల్లి సాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 21** జీవితంపై విరక్తి చెంది యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ పోలీసుల కథనం ప్రకారం మండలంలోని మాణిక్ భండారు తండాకు చెందిన బాధవత్ దివ్య తండ్రి అమర్ సింగ్ వయస్సు 20 సంవత్సరాల యువతి ఆదివారం ఉదయం తన ఇంట్లో కిటికీకి చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై సాయన్న



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 21 :** వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సాయన్న సూచించారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటన తెలుపుతూ... మండలంలోని గోదావరి నది పరవాక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటలకు వెళ్ళవద్దని సూచించారు. వర్షాకాలంలో ముఖ్యంగా గ్రామాలలోని విద్యుత్ స్తంభాలను ముట్టు కోవద్దని, రైతులు పొలాల వద్ద బోర్ మోటార్ల వద్ద చేతులతో తాకవద్దాన్ని, జాగ్రత్త వహించాలన్నారు. వాగులు వంకలు వర్షాలకు నిండుగా ఉండి వరద ప్రభావం ఉంటుంది కనుక వెళ్ళ వద్దన్నారు. వర్షాకాలంలో ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది కనుక అతివేగం పనికిరాదన్నారు. పిల్లలు, యువతీ, యువకులు నదుల వద్ద వాగుల వద్ద సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## గోదావరి నదిలో సంతరించుకున్న జలకళ



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 21 :** త్రివేణి సంగమ గోదావరి లో జలకళ సంతరించుకుంది. రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి నదిలో గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్నటువంటి వర్షాలకు ఎగువ ప్రాంతం నుండి భారీ ఎత్తున వరదనీరు రావడంతో గోదావరి నదిలో జలకళ సంతరించుకుంది. మహారాష్ట్ర నుండి గోదావరి వరదనీరు భారీగా వస్తు, మంజీరా, హరిద్ర నదుల నుండి కూడా ఎగువ ప్రాంతం వరదనీరు గోదావరిలోకి ప్రవహించడంతో గోదావరిలో నీటితో నిండుగా కనిపిస్తుంది. నదిలోకి కొత్తనీరు రావడంతో భక్తులు పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

## ఘనంగా గురు పౌర్ణమి పూజోత్సవం



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 21 :** రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువుల పూజోత్సవ కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కందకుర్తి లో శ్రీ శ్రీ సీతారాం త్యాగి మహారాజ్ ఆశ్రమంలో ఉదయం నుండి వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకొని పూజ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం గురువులను ఘనంగా భక్తిశ్రద్ధలతో కొలిచారు. అనంతరం ఆశ్రమంలో భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత రాఘవేందర్, ఆశ్రమ నిర్వాకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బెహరాన్‌లో మెండోరా వాసి మృతి, మృత దేహాన్ని తెప్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని సిఎంకు వేడుకోలు



**బాల్కొండ, జులై 21 (ప్రజా జ్యోతి ).** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని మెండోరా గ్రామ వాసి అయిన మాకూరి వినోద్ 35 ఏళ్లుగా బెహరాన్ లో విధులను నిర్వహిస్తూ ప్రమాదవ శాత్తు మృతి చెందాడని అతని భార్య యమున రోదించారు. తన భర్త మృతదేహాన్ని బెహరాన్ నుండి తెప్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె సి ఎం రేవంతరెడ్డి ని పత్రిక ముఖంగా వేడుకుంది. తమది అతి నిరుపేద కుటుంబమని తమకు ఒక చిన్న కుమారుడు ఒక కూతురు ఉన్నదని, తన భర్త పొట్ట చేత పట్టుకొని కుటుంబ పోషణ కొరకు బెహరాన్ వెళ్లాడని భార్య యమున రోదిస్తూ ముఖ్యమంత్రిని వేడుకుంది. గత రెండు రోజుల క్రితం తన భర్త విధులు నిర్వహిస్తూ ప్రమాదవ శాత్తు మృతి చెందాడని, సి ఎం ప్రత్యేక చొరవ తీసుకొని తన భర్త శవాన్ని స్వగ్రామానికి తెప్పించి, తమ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని రోదిస్తూ మృతుని భార్య యమున పత్రికా ముఖంగా సి ఎం ను వేడుకుంది.

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

* వైభవంగా గురు రథోత్సవం
* తల్లిదండ్రులకు పాదపూజ చేసిన విద్యార్థులు
* చీకటిని తొలిగించే శక్తే గురువు
* భారీగా తరలివచ్చిన భక్తులు

**జహీరాబాద్,జులై 21(ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, డాక్టర్, సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, శ్రీ రుద్ర సహిత శ్రీ దత్తాత్రేయ స్వామి అభిషేకం, సామూహిక అనఘా దేవి వ్రతం, మధ్యాహ్నము శ్రీ దత్త యజ్ఞం, పూర్ణాహుతి, రథోత్సవం ఊరేగింపు, తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి మాతృశ్రీ అనసూయ మాత, అవధూత గిరి మహారాజ్ వారికి నాణాలతో తులాభారం, గురుపాద పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.



* చీకటిని తొలిగించే శక్తే గురువు

శ్రీ దత్త గిరి మహారాజ్ ఆశ్రమంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక సభలో మహంతి డాక్టర్ సిద్దేశ్వర స్వామి, రంజాల్ రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాచయ్య స్వామి, మాట్లాడుతూ కలం పట్టుకున్నా.. నేర్పేవాడు ఉన్నప్పుడే అందులో మెళుకువలు తెలుస్తాయని ఆ నేర్పించేవాడే గురువని లౌకిక, అలౌకిక, ఆధ్యాత్మిక.. ఇలా ఏ రంగంలో అయినా మనలను నడిపించడానికి గురువు కావాల్సిందేనని అన్నారు.సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కిందని గుఅంటే చీకటి రు అంటే దానిని అడ్డగించువాడు. అజ్ఞాన మనే చీకటిని తొలిగించే శక్తే గురువుకి దక్కుతుందన్నారు. నాలుగు వేదాలు, ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, బ్రహ్మ సూత్రాలు, మహాభారతం, భాగవతం.. మానవాళికి అందించిన మహోన్నతుడు జ్ఞాన బ్రహ్మ వ్యాస మహాముని జన్మదినమే గురు పూర్ణిమ సనాతన వైదిక ధర్మానికి ఇది ఒక మహాపర్వదినం అని వారు అభి వర్ణించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పూర్తి ఏర్పాటు చేశారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

- ఎస్సై సుభాష్ గౌడ్




**మనోహరాబాద్, జూలై 21 ( ప్రజా జ్యోతి )** విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మండల వ్యాప్తంగా పలు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు. జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు జారీ చేశారు. ఆదివారం మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు పాత ఇళ్లలో బోరు బావి ల వద్ద స్టార్టర్ లు ఇనుప స్తంభాలు లాంటివి వాటికి దూరంగా ఉండాలని. చిన్నపిల్లలను చెరువు కుంటల వద్దకు నీరు నిల్చున్న గుంతల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని పలు గ్రామాల ప్రజలకు ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు. వీలైనంతవరకు ప్రజలు ఇళ్లలోంచి బయటకు వెళ్లే ప్రయత్నం చేయొద్దని అత్యవసర సమయంలోనే వెళ్లి పనులు చూసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు



**జహీరాబాద్, జులై 21(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ న్యాల్కల్ మండల్ మల్గి గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించు కోవడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మంజులను దర్శించుకొని తమ తమ మొక్కలను మొక్కి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అదే విధంగా సాయంత్రం అన్నదాన కార్యక్రమం పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి కార్యనిర్వాకుల గుండప్ప గోపాల కృష్ణ కంటప్ప మోహన్ సందీప్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మకు బోనాలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 21** గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున పోచమ్మకు డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా బోనాలు తీశారు ఉత్సవాల్లో ఐనోల్ ఒగ్గు పూజారి శేఖర్ బృందం ఆధ్వర్యంలో 22న గంగకు పోవుట ,ఒగ్గు కథ, 23న ఎల్లమ్మదేవి లగ్నం ,ధ్వజస్తంభం యొక్క పూజ అమ్మవారికి బోనాలు అన్నదాన కార్యక్రమం ఉంటాయని గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దుర్గ గౌడ్ రమేష్ గౌడ్ మల్లికార్జున్ గౌడ్ శేఖర్ గౌడ్ పెంట గౌడ్ భూమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 21** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వందలాదిగా భక్తులు సుదూరు ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం నూతన వస్తువులు సమర్పించారు ఆలయ పూజారి శివప్ప ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రంగారావు జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అశోక్ రాజు తదితరులు ఉన్నారు.

## ఐకెపి వివోఏలకు కనీస వేతనాలు 26 వేల రూపాయలను అందించాలి

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ లో పనిచేస్తున్న ఐకెపి వివోఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి , కిష్టయ్య లు అన్నారు. గ్రామ సంఘం లో గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వివోఏల వ్యక్తిగత ఖాతాలో చెమ చేయాలని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో లాప్టాప్ సౌకర్యంతో పాటు నెట్టు సౌకర్యం కల్పించి జీవో నంబర్ 58 ని సవరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు వారికి పది లక్షల సాధారణ భీమా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించి అర్హులైన వివో ఏళ్లకు సీసీలుగా పదోన్నతులు కలిగించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐకెపిఓఏలకు ఒకే రకమైన యూనిఫాం అందించి సెర్ప్ ఉద్యోగాలుగా గుర్తించి వారికి గుర్తింపు కార్డులు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఓఏలు మహేష్ మల్లేశం శ్రీనివాస్ పద్మ నికిత ఎల్ల స్వామి రవి స్వప్న, వెంకటలక్ష్మి వినోద శోభ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎమ్మెల్యే దిలీప్ పాండే సన్మానించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు



**సంగారెడ్డి, జులై 21( ప్రజా జ్యోతి న్యూస్)** రానున్న స్థానిక జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచులు ఎన్నికల్లో తమ పార్టీ గెలిపించు కోవాలని ఢిల్లీ ఎమ్మెల్యే ఇన్చార్జి దిలీప్ పాండే సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి రాజేశ్వర్ కు ఆయన సూచించారు. అనంతరం ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో తమ పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు అదేవిధంగా మెదక్ జిల్లాలో కూడా ఇన్చార్జిలను నియమిస్తానని ఆయన అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్ పై చంపడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు అక్రమ కేసులు బిజెపి ప్రభుత్వం పెట్టినప్పటికీ ఎవరికి భయపడే అవసరం లేదని ఆయన ఆరోపించారు . రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వంకు ప్రజల గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రెండు లక్షల రుణమాఫీని కొంతమంది రైతులకు రాలేనందున జిల్లా కలెక్టర్ స్పందించి రాని వారి రైతులకు రుణమాఫీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

* జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



**జహీరాబాద్, జులై 21(ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లాలు రెండు రోజులుగా ఎడతెరపు లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. సంగారెడ్డి జిల్లాలో గల మండలాల్లో నదులు వాగులు వంకలు చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్ల పైకి నీరు చేరే అవకాశం ఉందని, కాలినడకన వాహనాల తో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని దయచేసి ఎవరు చెట్ల కింద ఉండకూడదని ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు నడిపే వారు, వర్షం నీరు రోడ్లపై నిల్వ ఉంటుందని దయచేసి మీరు జాగ్రత్తగా చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని, కారు నడిపేవారు ముందు వాహనాలకి 50 ఫీట్ల దూరం ఉండేలా చూసుకోవాలని, అత్యవసరమైతే డయల్ 100 కు లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 నంబర్కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలు పొందాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం ఒక ప్రకటనలో ప్రజలకు తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎల్లో అలర్ట్ జారీ చేయడం జరిగిందని, జిల్లాలో ప్రజలు ఎవరు కూడా అత్యవ సరమైతేనే తప్ప ప్రయాణాలు, చేయ కూడదని, జలాశయాలు నిండుకుండలా మారే అవకాశం ఉన్నందున ప్రమాద కారణాలు దృష్టి, ఎవరు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లవద్దని సూచించారు. జిల్లా పోలీసు అధికారులకు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు వెళ్లకుండా ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్ హెచ్ ఓ లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాల్లో ఉన్న చెరువులు కుంటలను సమర్పించి, ఆన కట్టలు ప్రమాద అంచనా ఉన్నట్లయితే సమాచారం అందించాలని జిల్లా పోలీసు అధికారులకు సూచన చేయడం జరిగింది. భారీ వర్షాల కారణంగా దృష్టి, పాటించ వలసిన జాగ్రత్త పడాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లకు కానీ చేతులతో తాకకూడదు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటర్లు వద్ద జాగ్రత్తగా వహించాలి. నీరు నిల్వ ఉన్న స్తంభాల దగ్గరకు వెళ్లకుండా ఉండాలి. వాగులు వంకలు బ్రిడ్జి లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, భవనాల పక్కన నివాసం ఉండరాదు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## పోలీస్ డీపీ పెట్టుకొని డబ్బులు వసూలు చేస్తారు జాగ్రత్త




* ఎస్సై వెంకట్ రెడ్డి
* మీ పిల్లలను, బంధువులను ఓ కేసులో అరెస్ట్ చేశాం అని ఫోన్ చేసి డబ్బుల డిమాండ్ చేస్తారు జాగ్రత

**సిర్గాపూర్ జులై 21(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ...పోలీస్ డీపీ (ఫోటో) పెట్టుకున్న అపరిచితులు ఫోన్ చేసి మీకు సంబంధించిన వాళ్లు పట్టుబడ్డారని, లేదా వాళ్ల పేరు మీద ఇల్లీగల్ డ్రగ్స్ కొరియర్లు వచ్చాయని లేదా సీబీఐ వాళ్ళమని ఎస్పీ నీ మాట్లాడుతున్న అని వాళ్లు ఇంకేదో పెద్ద తప్పు పని చేశారని మీ వీడియో యూట్యూబ్ లో అప్లోడ్ చేస్తామని మిమ్మల్ని టెన్షన్లో పెట్టి బురిడీ కొట్టిస్తారు. అలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తస్మాత్ జాగ్రత్త మీకు తెలియని వెబ్ సైట్/యాప్ నందు పెట్టుబడి పెట్టి సైబర్ మోసాలకి గురికాకండి. అధిక లాభాలకి ఆశపడి గోతిలో పడకండన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ ఎట్టి పరిస్థితుల్లో లిఫ్ట్ చేయకండి... వాళ్ళు నగ్నంగా ఉండి మీ వీడియో రికార్డ్ చేసిమిమ్మల్ని బెదిరించి డబ్బు లాగేస్తారు.TELANGANA STATE POLICE (తెలంగాణ స్టేట్ పోలీస్) ఆన్లైన్ ఆర్థిక మోసానికి గురైన బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 కాల్ చేయండి. లేదా www.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయండి, లేదా స్థానిక పోలీస్ స్టేషన్ స్టేషన్ని సంప్రదించాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**చేర్యాల (కొమురవెల్లి)ప్రజాజ్యోతి:** కొమురవెల్లి మండలంలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు పట్టబద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అనంతరం జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చేర్యాల నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో కేసీఆర్ ప్రజలనే కాదు,దేవుళ్లను సైతం మోసం చేశారు.జనగామ నియోజకవర్గంలోనిచేర్యాల,కొమురవెల్లి,మద్దూరు,దూల్మిట్ట మండలాలను జనగామ జిల్లాలో కలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో కొమురవెల్లి మల్లన్న ఆలయ నిధులతో పాటు తపాస్పల్లి నీళ్ళను సైతం దోచుకొని వెళ్లారని ఆరోపించారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో దొంగ ఓట్లతో పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచినప్పటికి నైతిక విజయం మాత్రం కొమ్మూరి ప్రతాప్ రెడ్డిదే అన్నారు.జనగామ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా లేకుంటే ముత్తిరెడ్డి లాగే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైతం నియోజకవర్గాన్ని దోచుకుంటాడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలి అన్నారు.ఎమ్మెల్సీగా చేర్యాల,కొమురవెల్లి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి ,కొమ్ము నర్సింగరావు, చేర్యాల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

**రాయపోల్ జూలై 21 (ప్రజా జ్యోతి)** గురుపౌర్ణమి పురస్కరించుకొని గురుదేవుని చిత్రాన్ని ఆవాల గింజలను ఉపయోగించి అత్య అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన గురుదేవులకు అంకితమిచ్చి తన గురుభక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, జ్ఞాన భిక్షతో పునర్జన్మనిచ్చి జీవితానికి సార్ధకత నిచ్చే వారే గురువన్నారు. అజ్ఞానమనే చీకటివల్ల మూసుకుపోయిన కళ్ళను జ్ఞానమనే వెలుగులోకి ప్రకశింపజేసే అతనే గురువన్నారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థను బీటుకూరి రాఘవాచార్యులు ఆశీషులతో ప్రారంభించానన్నారు. నేడు రామకోటి సంస్థ ద్వారా లక్షల మంది భక్తులు ప్రతిరోజూ రామ నామాన్ని లిఖిస్తున్నారంటే దానికి మూల కారణం గురువే అన్నారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిన్నకోడూర్, జులై 21 (ప్రజాజ్యోతి):** రామునిపట్ల గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2010 -11 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల యు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఇందులో పూర్వ విద్యార్థుల తమ పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తాము చదువుకున్నప్పటి చిన్ననాటి రోజులను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ,ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మల్లన్నను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**జగదేవపూర్, జులై21(ప్రజాజ్యోతి):** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదివారం కొమురవెల్లి మల్లన్నను దర్శనం కోసం కొండ పోచమ్మ రోడ్డు గుండా వెళ్లతుండగా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామ కమిటి అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, యువ నాయకులు లోకేష్, మనోజ్, కరుణకర్, వెంకట్రామిరెడ్డిలు మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## జిల్లాలో ప్రాజెక్టులు నింపండి

**జగదేవపూర్, జులై21(ప్రజాజ్యోతి):** కురుస్తున్నవర్షాలకు కాళేశ్వరం, మే డిగడ్డ ప్రాజెక్టులు నిండుకుండలా మారాయని, ఆ నీటితో సిద్దిపేట జిల్లాలో ప్రాజెక్టులను నింపాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టు నిండి నీరువృధాగా పోతుందని, వృధాగా పోయే నీటితో జిల్లాలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగానాయక సాగర్ ప్రాజెక్టులకు నింపాలని కోరారు. జిల్లాలో భారీ వర్షాలు లేకపోవడం వల్ల నేటికి ప్రాజెక్టులు నిండాలేదని, అలాగే చెరు వు, కుంటలోకి నీరు రాలేదని, వరి సాగుకు నీటి ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు.ఇప్పటికే వర్షాలు సకాలంలో కురవక వరి సాగు అలస్యమైందని తెలిపారు. దీంతో రైతులు వానా కాలం వరి సాగుపై ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఆయకట్టు రైతులు నారు పోసి నీరు కోసం ఎదురుచూస్తున్నార ని, ప్రాజెక్టులకు నీరు వదిలితే తద్వారా కాల్వల ద్వారా చెరువు కుంటలకు నీరు పంపిస్తే సాగు సాగుతుందని చెప్పారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## పోతిరెడ్డి పల్లి నుండి పెద్దరాజుపేట వరకు బీట్ రోడ్డు మంజూరు చేయండి

**చేర్యాల ప్రజాజ్యోతి :** పోతిరెడ్డి పల్లి నుండి పెద్దరాజుపేట వరకు బీట్ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ ఆదివారం కొమ్మూరి నివాసంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సీపీఐ నాయకుల వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి పెద్దరాజుపేట వరకు వెళ్లే రహదారి మట్టి రోడ్డు కావడంతో ఈ ప్రాంతం మీదుగా ప్రభుత్వ పాఠశాలకు, హైదరాబాద్, యాదగిరి గుట్ట, కొండపోచమ్మ, గజ్వేల్ తదితర గ్రామాలకు వెళ్లాలంటే ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, గత 10 సంవత్సరాలుగా సిపిఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు అధికారులకు వినతి పత్రాలు అందజేసి అప్పటికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. బీటీ రోడ్డు లేకపోవడం వల్ల కొద్దిపాటి వర్షానికే మట్టి రోడ్డు గుంతల మయంగా మారి అస్తవ్యస్తంగా తయారైందని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎమ్మెల్సీ నిధులనుండి రోడ్డు నిర్మించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి, సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, ఏగుర్ల ఎల్లయ్య, ఈరి మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## మైసమ్మ తల్లి బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు

పరిగి, జూలై 21 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణ కేంద్రంలో కొలువు దీరిన మైసమ్మ తల్లి బోనాలు ఆదివారం ఉదయం



ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో పాటు పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మ వారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పరిగి పట్టణ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

పరిగి, జూలై 21 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చెన్గోముల్ పోలిస్ స్టేషన్ పరిధిలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. చెన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



తెలిపిన వివరాల ప్రకారం మిర్జాపూర్ గేటు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది వున్నాడని మృతుడుని గుర్తిస్తే 8712670042 నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

## శేరిలింగంపల్లి లో సాయి బాబాను దర్శించుకున్న ధనసరి అనసూయ సీతక్క

శేరిలింగంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీలోని షిరిడీ సాయి బాబా ఆలయం నందు పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి.ధనసరి అనసూయ సీతక్క,మంత్రి తో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్.వి.పూజిత జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,నల్ల సంజీవ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్,సాయి బాబా ,హరిప్రసాద్, రామాంజనేయ రెడ్డి, నందమూరి ప్రసాద్,రాజేష్,జీవి రెడ్డి,కృష్ణ వేణి,శ్రీదేవి,శిరీష సత్తుర్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమిష్టి కృషితోనే ఆర్ టి సి డిపో నారాయణఖేడ్ కు ఆదాయం: డీ ఎం మల్లేశం

కల్హే ర్ / నారాయణఖేడ్. జూలై 21 ( ప్రజా జ్యోతి)
ఆర్టీసీ బస్ డిపోలో ఉద్యోగుల కృషితోనే డిపోకు ఆదాయం సమకూరుతుందని



నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం మాట్లాడుతూ డిపోలో డ్రైవర్లతో కండక్టర్లు సిబ్బంది తో సమావేశం నిర్వహించారు సూచనలు సలహాలు తోటి సిబ్బంది యొక్క సహకారం ఎలా తీసుకోవాలి అనే వాటిపై , సూచనలు ఇచ్చారు. బస్సును జాగ్రత్తగా నడిపించి ప్రయాణికులకు క్షేమంగా గమ్యస్థానానికి చేర్చాలని సూచించారు గమ్యస్థానం ముఖ్యం కానీ వేగం కాదని. అదేవిధంగా డీజిల్. కె .ఎం .పి. ఎల్ .పెంచి పొదుపు చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తులు స్వీకరణ

సంగారెడ్డి జూలై 21 (ప్రజాజ్యోతి )
రాయికోడ్ మండల పరిధిలో ఆయా గ్రామాల రైతులు జూన్ 28, 2024 నాటికి పట్టా



పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ తెలిపారు. రైతుల వయస్సు 18 నుంచి 59 మధ్య ఉన్నవారు అర్హులని అన్నారు. దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, రైతు బీమా దరఖాస్తు ఫారం నింపి పట్టాదారు స్వయంగా వచ్చి సంబంధిత ఏఈఓ లకు అందించాలన్నారు. చివరి ఆగస్టు 4వ తేదీ గడువులోగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇదివరకే నమోదు చేసుకున్న రైతులు ఏమైనా సవరణలు ఉంటే ఆగస్టు 30వ తేదీలోగా మార్పు చేసుకోవచ్చని అన్నారు.

# ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా...?

**-మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి భవనం చిన్నపాటి వర్షానికి కురిస్తే చర్యలు లేవా...?**

**-ఆస్పత్రిలో ప్రతి రూములో ఉరిస్తే పేషంట్ల పరిస్థితి ఏమిటి...?**

**-ఆస్పత్రి కనీస మరమ్మత్తులు చేపట్టకపోతే నిధులు ఎటువైపు పోతున్నాయి...?**

**-భాజాపా వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్.**

నవాబుపేట్ జూలై 21 (ప్రజా జ్యోతి)
నవాబుపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి





పరిస్థితి దినదినం ఘోరమైన స్థితిలోకి దిగజారుతోంది. మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి వైద్యం కోసం గర్భిణీలు అదేవిధంగా వివిధ



రకాల వ్యాధులకు సంబంధించిన వ్యక్తులు వచ్చినప్పుడు ఆసుపత్రి యొక్క పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. మరి ముఖ్యంగా ఆస్పత్రి భవనం పటిష్టమైన నిర్మాణముతో ఉండాలి కానీ నవబుపేట్ ఆస్పత్రి మాత్రం అధ్వానమైన స్థితిలో ఉందని భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాలలోని ప్రజలు ఎక్కువగా వ్యాధులకు గురయ్యే అవకాశం ఈ వర్షాకాలంలోనే ఉంటదని తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని గర్భిణీ స్త్రీలు కూడా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వారి యొక్క హెల్త్ చెకప్ చేయించుకోవడం కోసం రావడం జరుగుతుందన్నరు. గర్భిణీ స్త్రీలు కాకుండా వివిధ వ్యాధులకు సంబంధించిన వారు కూడా ఈ ఆసుపత్రికి రావడం జరుగుతుంది. కానీ ఆసుపత్రి యొక్క భవనం ఘోరమైన స్థితిలో ఉన్న ప్రభుత్వ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. పైన పటారం లోన లొటారముగా మామూలు వర్షం వస్తేనే ఆసుపత్రి మొత్తం ఉరుస్తుందన్నారు. వర్షం వచ్చినప్పుడు ఆస్పత్రి లోపల పారవేసే వస్తువులకు వాడవలసిన డస్ట్ బిన్లను ఉరుస్తున్న నీటి కోసం వినియోగించడం జరుగుతుందన్నరు. వర్షం కురిసినప్పుడు అనారోగ్యంతో వచ్చినవారు కూర్చోవడానికి కూడా ఇబ్బందికరంగా మారడం జరుగుతుందన్నారు. కూర్చునే చేర్లతో పాటు ప్రతి రూములో ఉరవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకవేళ గర్భిణీ స్త్రీలు ఆస్పత్రులు ప్రసవిస్తే వారి యొక్క పరిస్థితి ఏమిటి...? చిన్నపాటి వర్షానికి ఆసుపత్రి భవనంలో చిన్నచిన్న పెచ్చులు



ఊరి పడటంతో ఉరవటం ఎంతవరకు సమంజసం...? ప్రభుత్వ ఆసుపత్రికి రావాల్సిన పేషెంట్స్ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లే అవకాశం ఉంది కాబట్టి ఆసుపత్రి పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రి మరమ్మతుల కోసం వచ్చే నిధులు ఎటు పోతున్నాయి ఏమవుతున్నాయో తెలియడం లేదన్నారు. కనీస మరమ్మత్తులు కూడా సమకూర్చుకోకపోతే వర్షానికి ఈ ఆస్పత్రి భవనం తడిసి ఏదో ఒక రోజు కుప్పకూలి అవకాశం వస్తుంది కాబట్టి అప్పటివరకు వేచి చూడడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రమాదం జరిగితే పట్టించుకోరా అప్పటివరకు వేచి చూడాలా ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన సంబంధిత అధికారులు ఆసుపత్రి భవాని యొక్క స్థితిగతులను తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఇండ్ల మధ్యలో అండర్ డ్రైనేజ్ మురుగునీరు

**-డ్రైనేజ్ మురుగునీరు వల్ల కలుషితమవుతున్న బోరు నీరు.**

**-కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారం మురుగునీరు.**

**-దుర్వాసనతో, దోమలతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు.**

**-పలుమార్లు విన్నవించిన పట్టించుకోని అధికారులు**

నవాబుపేట్ జూలై 21 (ప్రజా జ్యోతి)
నవాబుపేట్ మండల పరిధిలోని గుమ్మడి పత్తేపూర్ గ్రామంలో మురుగునీరు పేరుకుపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు మరియు యువజన సంఘాల నాయకులు తెలిపిన వివరాల ప్రకారం... నవాబుపేట్ మండల పరిధిలోని గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో కొంత కాలముగా ఓ కాలనీ అండర్ డ్రైనేజీ నీరు ఒకే ప్రదేశంలో నిలవడం జరుగుతుందన్నారు. చుట్టుపక్కల ఇండ్లు ఉన్న ఆ ఇండ్లలోకి దుర్వాసన వెదజల్లుతుందిన్నారు. ఈ మురుగునీరు ఇండ్ల మధ్యలో ఉండ కుండా ఊరు బయటకి వెళ్లే విధముగా అధికారులు సహాయం చేయాలని గ్రామస్తులు కోరారు. వర్షాలు ఎక్కువగా పోరాటంతో ఈ మురుగు నీరు ఎంత పక్కనే ఉన్నటువంటి బోర్లకి వెళ్లడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ నీరు గ్రామానికి తక్కువగా రావడంతో ఈ బోర్లు నీరును గ్రామంలోని ఓ కాలనీ వాసులు మొత్తం వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి నీరును త్రాగడం ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఆ యొక్క మురుగు నీరు బోరు వద్దకు రాకుండా ఊరు బయటకు వెళ్ళే విధంగా పైప్ లైన్ వెయ్యాలని గ్రామస్తులు కోరారు. వర్షాకాలంలో అనారోగ్యం ఈ నిల్వ ఉన్న మురుగు నీటి ద్వారా ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటది కాబట్టి ఈ నీరు ఇండ్ల మధ్యలో నిలువ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు. ఈ మురుగునీరు విషయంలో అధికారులకు పలుమార్లు విన్నవించిన ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కాలనీలో ఉన్న మురుగునీరు ఊరు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి.
బీజేవైఎం నవాబుపేట్ మండల సెక్రెటరీ హరికృష్ణ.

గుబ్బడి ఫతేపూర్ గ్రామంలోని మురుగునీరు ఇండ్ల మధ్యలో ఒకే స్థలంలో చేరుకోవడం వల్ల అనారోగ్య సమస్య లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ మురుగునీరును ఊరు బయటకు పంపించే విధంగా అధికారులు స్పందించాలని నవాబుపేట్ మండల బీజేవైఎం సెక్రెటరీ హరికృష్ణ అన్నారు.



-గ్రామంలోని బోరులోకి మురుగునీరు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
-గుబ్బడి పత్తేపురు గ్రామ భాజాపా అధ్యక్షులు వెంకటేష్.

గుబ్బడి పతేపూర్ గ్రామంలోని బోరులోకి వర్షం పడినప్పుడు అండర్ డ్రైనేజీ నీరు చేరి బోరు నీరు మొత్తం కలుషితమవుతుందని అన్నారు. ఈ నీరును గ్రామంలోని ప్రజలు వినియోగించుకోవడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడి ఆస్పత్రిల పాలయ్యే అవకాశముంది కాబట్టి బోర్లోకి వర్షపు నీరు మురుగునీరు పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని కలుషిత నీరు నుంచి గ్రామ ప్రజలను కాపాడలని భాజపా గుబ్బడి పత్తేపూర్ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్ ఉన్నారు.



-గ్రామంలో ఉన్న సమస్యలపై అధికారులు స్పందించి తడి చర్యలు తీసుకోవాలి.
-బిజెపి నవాబుపేట్ మండల కార్యదర్శి సుధాకర్.

గుబ్బడి పత్తేపూర్ గ్రామంలోని మురుగునీరు సమస్యలపై వెంటనే ప్రభుత్వాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నవాబుపేట మండల కార్యదర్శి సుధాకర్ అన్నారు. కాలనీ మురుగు నీరు మొత్తం బోరులోకి పోవడం వల్ల బోరులో నుండి వచ్చే నీరు కలుషితమై అనేక సమస్య ఏర్పడే అవకాశం ఉంటది కాబట్టి ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

దోమ జూలై 21 (ప్రజా జ్యోతి) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్



నాయకులు, కార్యకర్తలు, రైతులు గ్రామ సచివాలయం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మరియు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు ఏదైతే రైతులకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు రెండు లక్షల వరకు రుణాలు ఒకేసారి మాఫీ చేయడము చాలా సంతోషంగా ఉంది అని చెప్పడం జరిగింది.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల వ్యవధిలోనే రైతుల రుణాలు మాఫీ చేయడంతో మరొకసారి కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వమని,నిబద్ధత గల ప్రభుత్వమని నిరూపితమైనదని అన్నారు.అదేవిధంగా మన మోత్కూర్ గ్రామంలో మొదటి విడత లక్ష రూపాయల రుణాలు వున్న 218 మంది రైతులకు దాదాపు 1 కోటి 22 లక్ష రూపాయలు మాఫీ అవ్వడం జరిగింది అని గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి కి,స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా ఎవరికైతే రుణాలు మాఫీ కాలేదో ఎలాంటి ఆందోళన కు గురికావల్సిన అవసరం లేదని ప్రభుత్వం వీరికి మళ్ళీ దరఖాస్తు చేసుకొనే అవకాశం ఇచ్చిందని అట్టి రైతులు వ్యవసాయ అధికారి ని సంప్రదించాలని సూచించారు.అదేవిధంగా కొత్త గా భూములు పట్టా చేసుకున్న వారు రైతు భీమా కోసం ఆగస్టు 5 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గోపాల్, షబ్బీర్,రాఘవేంధర్ రెడ్డి, చంద్రకాంత్, రాఘవేంధర్, సత్యయ్య,గుర్రప్ప, రాంచంద్రయ్య,ఎర్ర సారంగి,బ్యాగరి శ్రీను,సర్దార్, తజ్జుమున్నూర్,రాజు,రాకొండ రాములు,మొగలాలీ,సండి వెంకటయ్య, గట్టు అంజయ్య,బైండ్ల తిరుమలయ్య,దాదాపురం లక్ష్మయ్య, మైసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గురువు లేని జ్ఞానం లేదు.. జ్ఞానం లేని ఆత్మ లేదు

**– తల్లిదండ్రులు జన్మనిస్తే ఆ జన్మకు జీవించే కళ నేర్పేది గురువే**

**– తెలివిని, సంస్కారాన్ని నేర్పుతూ బోధించే గురువులందరికీ గురు పూర్ణిమ శుభాకాంక్షలు**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా జ్యోతి జూలై 21: మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఔషాపూర్ గ్రామంలో శుద్ధ గురు పౌర్ణమి సందర్భంగా గ్రామంలో ఉన్న ఉ



పాధ్యాయులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ కావేరి మచ్చిందర్ రెడ్డితో కలిసి వారిని శాలువాతో సత్కరించి మొక్కను అందజేసి గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువును బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపంగా పూజించే ఉత్కృష్టమైన సంస్కృతి మనదని. "గు" అంటే అంధకారం, చీకటి అని అర్థం. "రు" అంటే తొలగించడం అని అర్థం. అజ్ఞానాంధకారాన్ని తొలగించే గురువు సాక్షాత్తు బ్రహ్మ దేవునితో సమానమని తల్లిదండ్రులు జన్మనిస్తే ఆ జన్మకు జీవించే కళ నేర్పేది గురువేనని తెలివిని, సంస్కారాన్ని నేర్పుతూ బోధించే గురువులందరికీ గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ జిల్లాల పోచిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, ఉపాధ్యాయులు సుధాకర్, కొండల్, శ్రీనివాస్, బాబురావు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలిలో ఘనంగా "గురుపౌర్ణమి"

మౌలాలి, జూలై 21, (ప్రజాజ్యోతి):
గురు పౌర్ణమి వేడుకను ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సాయి



నాథాపురం ,గాయత్రీ నగర్ తదితర ప్రాంతాలలోని సాయిబాబా ఆలయాల్లో గురు పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో కొలువైన సాయిబాబాను దర్శించుకోవడానికి దేవాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయాలను పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. భజనలు, సాయి నామస్మరణతో బాబా దేవాలయాలన్నీ మారు మ్రోగాయి. భక్తులకు అన్నదానం చేశారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని సంతోషీమానగర్ లోని జీఎస్ఆర్ గార్డెన్ లో రామిడి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన సాయిబాబా ప్రత్యేక పూజా కార్యక్రమంలో మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీతాశేఖర్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం వారు ద్వారకామయికాలనీ లోని సాయిబాబా ఆలయాన్ని సందర్శించి సాయిబాబా ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్ర శేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబా, నాయకులు మల్లారెడ్డి, గుప్తా, సుబ్బయ్య, భరత్ సింగ్,సంతోషిమాత కాలనీ వాసులు పాల్గొన్నారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తన రాజకీయ గురువు వాసుదేవరావు నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి వారి దివ్యాశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. హిందువులు ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధి పౌర్ణమినాడు గురుపౌర్ణమి జరుపుకుంటారని చెప్పారు. ఈ రోజు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గురువులను, తమ జీవితానికి మార్గనిర్దేశం చేసి, అభ్యున్నతి వైపు



నడిపించినందుకు ప్రతిఫలంగా వారిని సన్మా నించి పూజిస్తారని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు.

## గురు పూర్ణిమ సందర్భముగా భక్తులతో పూజలు అందుకున్న ఆదిశ క్తి శ్రీ శ్రీ మహంకాళి దేవత

కల్హేర్.. జూలై .21 .( ప్రజా జ్యోతి )
కల్హేర్ మండల కేంద్రం లోని ఆదిశక్తి మహంకాళి ఆలయంలో ఆదివారం గురు పూర్ణిమ సందర్భంగా విశేష పూజ కార్యక్రమాలను పూజారులు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామి అమ్మవారికి పంచామృతాలు, గంగాజలాలతో అభిషేకం చేసి మహా మంగళ నక్షత్ర హారతి సమర్పించారు. అదేవిధంగా కుంకుమార్చన, ప్రత్యేక ఆరాధన, దీపారాధన కూడా చేశారు. ఈరోజు సెలవు దినం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుంచి ఆలయానికి తరలివస్తున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకున్నారు ఆలయ కమిటీ అధ్యక్షులు దాచా రమేష్ మరియు ఆలయ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**సుల్తానాబాద్ జూలై 21 (ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమను పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసిన అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించిన లైన్స్ క్లబ్ ప్రతినిధులు ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. గురు బ్రహ్మ: గురు విష్ణు: గురుదేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః. బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుని తరువాత భారతీయ సంస్కృతిలో పూర్వం నుండి గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. గురువు అంటే అజ్ఞానం అనే చీకటి పొరలను పారదోలి జ్ఞానమనే వెలుతురును అందించే ఒక గొప్ప శక్తి అని, పూర్వకాలంలో వేదాలను ఏకం చేసి పంచమ వేదంగా మహాభారతాన్ని వినాయకుడి సాయంతో గ్రంథస్థం చేసి ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిన వ్యాస మహర్షికి కృతజ్ఞతగా ప్రతిఏటా జూలై 21న ఆషాఢ మాస శుద్ధ పంచమిని గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమగా జరుపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు కొమ్ము కుమార్, మహమ్మద్ ఆరిఫ్, పురం సునీత, వినయ్ సాయిబాబా ఆలయ పురోహితులు సంజయ్ మరియు పాఠశాల డైరెక్టర్ మాటేటి క్రిష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు

## కవి జూకంటి జగన్నాథంకు శ్రీ దాశరథి కృష్ణమాచార్య అవార్డు

- సాహితీ లోకానికి గర్వకారణం



**సిరిసిల్ల:జూలై 21(ప్రజా జ్యోతి)** డాక్టర్ దాశరధి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా ప్రతి ఏటా ప్రకటించే ప్రతిష్టాత్మక శ్రీ దాశరధి కృష్ణమాచార్య అవార్డు 2024 సంవత్సరానికి గాను ప్రముఖ కవి రచయిత జూకంటి జగన్నాథం కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్,కోశాధికారి పర్కాల రవీందర్,తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి అడేపు లక్మన్ జిల్లా అధ్యక్షులు వెంగలి నాగరాజు.వారు మాట్లాడుతూ. సాహితీ ప్రపంచానికి ఎనలేని సేవ చేస్తూ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ సామాన్యుల జీవితాలే ఇతివృత్తాలుగా అనేక రచనలు చేసిన అభ్యుదయ కవి, రచయిత జూకంటి అని అన్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అవార్డు ప్రకటించడం గర్వకారణమని అన్నారు.

**జూకంటి విశేషాలు..**

జూకంటి జగన్నాథం తెలంగాణకు చెందిన వచన కవి, కథకులు. 14 కవితా సంకలనాలు, ఒక కథల పుస్తకం వెలువరించారు. జననం 1955 జూన్ 20 (వయసు 69) తంగళ్లపల్లి, రాజన్న సిరిసిల్లా జిల్లా , తెలంగాణ, జగన్నాథం గారు 1955, జూన్ 20న దుర్గయ్య-సుశీల దంపతులకు రాజన్న సిరిసిల్లా జిల్లా లోని తంగళ్లపల్లి గ్రామంలో జన్మించారు.రచనారంగం: జగన్నాథం ప్రధానంగా వచన కవిత్వం రాస్తారు. కథల సంకలనం కూడా వచ్చింది. వీరి కవిత్వంపై యం. నారాయణ శర్మ విశ్లేషణ చేసి ఊరి దుఃఖంపేరుతో ఒక వ్యాసాల పుస్తకాన్ని ప్రచురించారు. అభ్యుదయ, విప్లవ, దళిత, బహుజన, మైనార్టీ వాదాల కవిత్వం రాశారు. ప్రధానంగా ప్రపంచీకరణ పరిణామాలను మొదటగా తెలుగు సాహిత్యంలో రాసిన కవిగా గుర్తింపు పొందారు. వచన కవిత్వ సంకలనాలు: పాతాళ గరిగె (1993) ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (1996) గంగడోలు (1998) వాస్కోడిగామా డాట్ కామ్ (2000) బొడ్డుతాడు (2002) ఒకరోజు పదిగాయాలు (అత్యాధునిక కావ్యం) 2004 తల్లికొంగు (2006) పిడికెడు కలలు! దోసెడు కన్నీళ్లు! (2008)తారంగం (2009) రాజపత్రం (2011) చిలుక రహస్యం (2012) చెట్టును దాటుకుంటూ.... (2015) వస (2017) ఊరు ఒక నారుమడి (2018) సద్దిముల్లె (2020) కథా సంకలనం:- వైపణి (2004) అవార్డులు: వలస (కథ) ఆంధ్రజ్యోతి వీక్లీ దీపావళి కథల పోటీలో ద్వితీయ బహుమతి (1986) సినారె కవితా పురస్కారం (1998) నూతన పాటి గంగాధరం పురస్కారం (2000) ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం గరికపాటి పురస్కారం (2004) సృజనాత్మకత ప్రక్రియలకు తెలుగు యూనివర్సిటీ ధర్మనిధి అవార్డు (2002) రాచకొండ విశ్వనాథ శాస్త్రి కథా పురస్కారం (2008) కవిత్వం విభాగంలో తెలుగు యూనివర్సిటీ ప్రతిభా పురస్కారం (2011) తెలంగాణ ఉత్తమ సాహితీవేత్త పురస్కారం (2015) తెలంగాణ సారస్వత పరిషత్తు సినారె పురస్కారం (2019) రాజన్న సిరిసిల్ల జిల్లా ముద్దుబిడ్డ అభ్యుదయ కవి దాశరథి కృష్ణమాచార్య ప్రతిష్టాత్మక సాహితీ పురస్కారం (2024) అందుకోబోతున్న జూకంటి జగన్నాథంకు శుభాకాంక్షలు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలెవరూ ఇండ్లనుండి బయటికి వెళ్లవద్దు..


- ప్రజల సౌకర్యార్థం ఫిర్యాదులు, సమస్యలు తెలపడానికి 24/7 హెల్ప్ లైన్ 9398684240 ఏర్పాటు..


- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సిరిసిల్ల: జూలై 21(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రజలెవరూ ఇండ్ల నుండి బయటికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, చెరువులు నిండి ఉన్న దృష్ట్యా అధికారులు కనిపెట్టుకుంటూ ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి పారుదల శాఖ, రోడ్లు, భవనాలు శాఖ, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, అలాగే మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండి కల్వర్టులు, రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ ఉండాలని చెరువులు, జలాశయాల నీటి మట్టాలను పర్యవేక్షిస్తూ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంది సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు. ముఖ్యంగా సిరిసిల్ల పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారుల సూచనలను ప్రజలు పాటించాలని, అనవసరంగా బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు శిథిలమైన ఇండ్లు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. హెల్ప్ లైన్ నంబర్ 9398684240 ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## కనుల పండువగా శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాలు





సుల్తానాబాద్ జూలై 21 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు అందరూ కలిసి అమ్మవారికి బోనాల పండగను వైభవంగా నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని వీధి వీధిన డప్పు చప్పులతో బైండ్లవారి విన్యాసాలతో,శివ సత్తుల పూనకాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై అమ్మవారికి బోనం ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండి రైతు కళ్ళల్లో సంతోషాన్ని చూడాలని వేడుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మినుపాల ప్రకాష్ రావు మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మంద మల్లయ్య గౌడ్,అంతటి లచ్చయ్య గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, సంతోష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్,మంద మధుకర్ గౌడ్,ఆనపురం శ్రీనివాస్ గౌడ్,కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,బత్తిని కృష్ణ గౌడ్,మంద నాగార్జున గౌడ్, మంద శివ గౌడ్,అంతటి చిరంజీవి, బైరగోని ప్రభాకర్ గౌడ్ తో పాటు అధిక సంఖ్యలో గౌడ సంఘ నాయ కులు,యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫామ్ హౌజ్ పాలన కాదు మాది ప్రజా పాలన

- సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి



**సిరిసిల్ల జూలై 21(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీది ఫామ్ హౌస్ పాలన కాదు అని ముఖ్యమంత్రితో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజా పాలనలో కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు .కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.మాటమీద నిలబడి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తులు కట్టడానికే సరిపోతుందని అన్నారు. రైతు రుణమాఫీ మొదటి విడత 32 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మిగతా 2 విడతల్లో పూర్తిస్థాయి రెండు లక్షల రుణమాఫీని ప్రభుత్వం చేసి తీరుతుంది.కేసీఆర్ లాగా ఫామ్ హౌస్ లో ఉండి నిర్ణయాలు తీసుకోవడం కాదు, మంత్రులందరూ కమిటీగా ఏర్పడి రుణమాఫీ విధివిధానాలను రూపొందించారని రైతుబంధు పథకం పై కూడా ప్రజాభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీపై మాట్లాడే అర్హత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు లేదని, పీఠాలు కదులుతున్నాయనే, పిచ్చి పట్టినట్లు తలా తోకా లేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.రుణమాఫీ చెయ్యకపోతే రాజీనామా చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు ఇప్పుడు ఆరుగ్యారెంటీల పేరిట మాట మారుస్తున్నాడని అన్నారు.నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగం నోటిఫికేషన్ ప్రభుత్వం ఇచ్చింది, ఇచ్చిన నోటిఫికేషన్లు రద్దు చేయాలని, కొంతమందిని రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి కోసం దొంగ దీక్షలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె.టోని జిల్లా చేనేత అధ్యక్షులు గోనెల్లప్ప, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజ్, జిల్లా నాయకులు గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, కత్తెర దేవదాస్, మాన్య ప్రసాద్, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, భీమవరం శ్రీనివాస్, శంకర్ తదితరులున్నారు.

## అపర అయోధ్యను దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథి రెడ్డి

- గతలో 3కోట్లతో ఆలయంలో అభివృద్ధి
- భక్తులకు వసతి గదులు నిర్మించనున్న పార్థసారథి రెడ్డి





**జమ్మికుంట,జూలై21( ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర అయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ను రాజ్యసభ సభ్యుడు , హెటెరో డ్రగ్స్ అండ్ ఫార్మసీ చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథి రెడ్డి కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వారికి ఆలయ ప్రాంగణంలో ఆశీర్వచనం చేశారు..ఈ సందర్భంగా బండి పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ గతంలో దేవాలయంకు సాలహారం, రాజగోపురం తో పాటు దేవాలయంలో లోపల గ్రానైట్ వేయించుటకు గాను 3 కోట్ల రూపాయల నిధులతో అందించి నిర్మించనాని భవిష్యత్ లో ఆలయానికి దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి గదులు, ఇతర అభివృద్ధి నిమిత్తం నిధులు విడుదల చేస్తానని తెలిపారు..అనంతరం ఆలయ అభివృద్ధి కి కృషిచేస్తున్న బండి పార్థసారథి రెడ్డి కి ఆయన అభిమానులు, భక్తులు ఆలయ సిబ్బంది శాలువతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు..

## హుజూరాబాద్ పట్టణంలో జలమాయమైన 23 వ వార్డు

- వర్షపు నీటి తొలగింపు - వార్డు ప్రజలకు రక్షణ
- అధికారుల సహాయంతో సహాయక చర్యలు
- తక్షణమే చర్యలు చేపట్టిన కౌన్సిలర్ మొలుగు సృజన - పూర్ణచందర్
- కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు





**జమ్మికుంట, జూలై 21( ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హుజురాబాద్ పట్టణంలోని గాంధీ నగర్, బుడిగెజంగం కాలనీ ప్రాంతంలోని 23 వార్డులోని కొన్ని ప్రాంతాలు ఆదివారం జలమయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వీడియో సోషల్ మీడియా ద్వారా పట్టణ ప్రజలు కోరగా విషయాన్ని తెలుసుకున్న కౌన్సిలర్ మొలుగు సృజన, బీ ఆర్ ఎస్ నాయకుడు మొలుగు పూర్ణచందర్ వర్షంలోనూ వార్డులో తిరుగుతూ వరదతో నీటిమయమైన ప్రాంతంలో ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకున్నారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మున్సిపల్ అధికారులకు విషయాన్ని తెలిపారు. జేసీబీ సహాయంతో వరదనీటిని బయటకు పంపే ప్రయత్నం చేసారు. తాము కూడా ప్రత్యక్షంగా జలమయమైన వీధుల్లో నీళ్ళు నిలవకుండా చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వరద రావడంతో ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు.. హుజురాబాద్ పట్టణంలో 23 వ వార్డు ప్రజలకు ప్రతి సందర్భంలో నేనున్నానంటూ సృజన పూర్ణచందర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేయడాన్ని పలువురు అభినందిస్తున్నారు.

**● స్పందించిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది**

హుజురాబాద్ పట్టణంలోని 23 వ వార్డులోకి వరదనీరు చేరడంతో ఈవిషయాన్ని బీ ఆర్ ఎస్ నేత, కౌన్సిలర్ మొలుగు సృజన పూర్ణచందర్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్, మున్సిపల్ సిబ్బంది ప్రతాప రాజు, ఆశిష్ అక్కడికి చేరుకొని సహాయక చర్యలకు సహకారం అందించారు. వరదనీరు రాత్రిపూట ఎక్కువైతే బుడిగెజంగం కాలనీలోని సాంఘిక సంక్షేమ ఎస్సి బాలుర హాస్టల్ లో బాధితులకు ఆశ్రయం తీసుకోవాలని కోరారు. హాస్టల్ వార్డెన్ తోనూ ఈ విషయమై చర్చించారు. వరదపై వెంటనే స్పందించిన అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి

- ప్రయాణ సమయంలో ఆభరణాలు పట్ల జాగ్రత్తగా వహించాలి
- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి



**జమ్మికుంట,జూలై21( ప్రజా జ్యోతి):** సైబర్ నేరాల పట్ల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి అన్నారు.ఆదివారం జమ్మికుంట పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో ప్రయాణికుల తో సీఐ రవి మాట్లాడుతూ ప్రయాణ సమయంలో మహిళలు చైన్ స్నాచర్ల బారిన పడకుండా, అలాగే మాయమాటలు చెప్పి బ్యాగులు దొంగతనాల చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తగు అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచు కోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతు లు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు





**సిరిసిల్ల: జులై 21 (ప్రజా జ్యోతి)** సిరిసిల్ల పట్టణంలో సాయి నగర్ లో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం నుండి భక్తులు సందడి నెలకొంది. పట్టణ ప్రజలు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో సాయి బాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే బాబా ఆలయంలో ప్రతి పౌర్ణమి కి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## గద్దర్ సభను విజయవంతం చేయండి



**సిరిసిల్ల:జూలై 21(ప్రజా జ్యోతి)** సిరిసిల్ల పట్టణంలో ప్రెస్ క్లబ్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజాయుద్ధ నౌక ఒక గద్దర్ అన్న అమరత్వం పొంది ఆగస్టు 6 2024 నాటికి సంవత్సర కాలం అవుతుంది. ఈ సందర్భంగా గద్దర్ ను స్మరించుకోవడానికి ఆగస్టు 1 నాడు ఉదయం 11 గంటలకు సిరిసిల్ల పట్టణంలో వాసవి కళ్యాణ మండపంలో గద్దర్ ప్రథమ వర్ధంతి సభను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాయి. కావున కవులు మేధావులు సాంస్కృతిక కళాకారులు జిల్లా ప్రజలు గద్దర్ అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కత్తెర దేవదాస్, రాగుల రాములు, గుంటి వేణు, గోనె ఎల్లప్ప, తుంగ శివరాజ్, సిరిసిల్ల రాము, రేగుల కనకయ్య, గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సిరిసిల్ల: జులై21 (ప్రజా జ్యోతి)** సిరిసిల్ల పట్టణంలో వెంకంపేట లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తయిన పూర్వ విద్యార్థులు గురుపౌర్ణమి రోజున గురువులకు వందనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువులకు స్థానమును ఇవ్వడం అనేది మనందరికీ తెలిసినదే గురు పౌర్ణమి రోజున గురువులను పూజించుకోవడం ద్వారా నాటి విద్యార్థులు వారి యొక్క ఔనత్యంను చాటుకున్నారని ఆనాటి ప్రధానోపాధ్యాయులు చిట్యాల ఆనందం తెలియజేశారు. 14 సంవత్సరాల తర్వాత అపూర్వ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని వారి యొక్క జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటూ ఇప్పటికీ వెన్నంటి ఉన్నటువంటి కౌన్సిలర్ కల్లూరు రేణుక రాజు, ఉపాధ్యాయులు చిట్యాల ఆనందం, మేకల పావని, దాసరి ప్రభాకర్, డాక్టర్ జనపాల శంకరయ్య, పులి రాజా గౌడ్, బోయన్న నారాయణ, ఓరగంటి భాస్కరా చారి, చీటి శ్రీలత, కూతూరి కరుణాకర్ రెడ్డి ,గోలి రాధా, కిషన్, మెరీతుకుల నారాయణ, గౌడ్ హుస్సేన్, విద్యార్థులు పొలాస వెంకటేష్, రాకేష్, కాసర్ల ప్రసాద్, రాజు, అరుణ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ సంఘం అధ్యక్షుడుగా కొత్త లక్ష్మీనారాయణ



**కోరుట్ల జులై 21 (ప్రజాజ్యోతి)** కోరుట్ల పట్టణంలోని ప్రసన్నాంజనేయ వాడ సంఘ ఎన్నికలను ఆదివారం రోజు నిర్వహించారు. ఎన్నికలలో కొత్త లక్ష్మీనారాయణ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడకట్టు సంఘం ఎన్నికల్లో తన పైన ఉన్న అభిమానంతో నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి రమేష్,రాజేంద్రప్రసాద్, భాస్కర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు : .

అధికంగా ప్రవహించే చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 21, ప్రజాజ్యోతి: జిల్లాలో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, నదుల వద్ద ప్రవాహం అధికంగా ఉందని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ప్రకటనను విడుదల చేశారు. జలాశయాలు, చెరువులు, వాగుల వద్దకు సెల్ఫీలు దిగడానికి, చేపలు పట్టడానికి ఎవరు వెళ్ళకూడదని ఈ




సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నించి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు. సరదాల కోసం పిల్లలు, యువకులు ఫోటోల కోసం, ఈతలు కొట్టడానికి వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విపత్కర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేసి తక్షణమే పోలీసువారి సహాయం పొందాలని తెలియజేసారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలీసు వారు చేపట్టే చర్యలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మువ్వా విజయబాబును అభినందించిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతలు

ఇల్లందు, జులై 21, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా ఆదివారం హైదరాబాదులో పదవీ బాధ్యతలు స్వీకరించిన మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబును ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ళ మాధవరావు, డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, జనగం కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, ఐఎన్టియూసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, నాయకులు వడియాల చిట్టిబాబు, పర్రె శ్రీనివాస్, ఎల్. కృష్ణ, చిల్లా శ్రీనివాస్, భోళ్ల సూర్యం, వంగ లుకేష్ కుమార్ లు శుభాకాంక్షలు తెలిపి శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు. డిసిసిబి చైర్మన్ గా బ్యాంకు అభివృద్ధికి ఎంతో సేవలు చేశారని, గత సార్వత్రిక ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఏ పార్టీలో ఉన్నా క్రమశిక్షణ గల కార్యకర్తలా పని చేసేవారని కొనియాడారు. మువ్వా విజయబాబుకు చైర్మన్ పదవి రావడానికి సహకరించి, బాధ్యతలు అప్పగించిన ఏఐసిసి అగ్ర నాయకత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ధన్యవాదాలు తెలిపారు.

## సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి శోభ

**సాయినాథుని దర్శనం కోసం భారీగా ఆలయాలకు తరలిన భక్తులు**

**ఓం సాయి శ్రీ సాయి నామంతో మార్మోగిన ఆలయాలు**

అశ్వారావుపేట, జూలై 21, ప్రజాజ్యోతి: నియోజకవర్గ వ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వినాయకపురం సాయిబాబా ఆలయంలోనూ, అశ్వారావుపేట లోని జంగారెడ్డిగూడెం రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ జ్ఞాన సాయిబాబా మందిరంలోనూ అంగరంగ వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు జరిగాయి ఈ క్రమంలోనే సాయిబాబా ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తులు వేకువజామునుంచే సాయినాథుడికి ప్రత్యేక





అభిషేకాలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయినాథుడి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుంచే మంత్రోచ్చారణలతో ఆలయాలు మార్మోగిపోతున్నాయి. పూల పందిరిలో.. పట్టు వస్త్రాలు ధరించి.. వెండి సింహాసనం అధిష్టించిన సాయినాథుడు భక్తులకు దర్శనమిచ్చాడు. బాబాను దర్శించుకునేందుకు వేకువజామునుంచే భక్తులు పోటెత్తారు.ప్రదిక్షణలు, పారాయణలు చేసిన భక్తులు అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ షిరిడి సాయి సేవా సమితి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జ్ఞాన సాయిబాబా మందిరంలో మధ్యాహ్నం జరిగిన అన్నదాన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

## సాయిబాబా ఆలయానికి బీరువా వితరణ

కారేపల్లి,జూలై 21,ప్రజాజ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని సాయిబాబా ఆలయానికి ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మొరిశెట్టి వెంకటేశ్వర్లు,శ్రీదేవి దంపతులు బీరువాను బహుకరించారు.గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం సాయిబాబా ఆలయ కమిటీకి తొమ్మిది వేల రూపాయల విలువైన బీరువాను మొరిశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు సాయిబాబా ఆలయకమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయపురోహితులు నాగసాయిశర్మ,సాయిబాబా ఆలయకమిటీ సభ్యులు బుచ్చిబాబు,ఇందుర్తి సురేందర్ రెడ్డి,యర్రా చక్రపాణి, గంగరబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## 214 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీలో అభివృద్ధి జరిగితే అది అభివృద్ధి కాదా..

కండ్లు ఉండి కనిపించని కబోదులకు అభివృద్ధి కనిపించదా..

ప్రజాక్షేత్రంలో గెలవలేని వ్యక్తులు గెలిచిన వ్యక్తులను విమర్శిస్తే సహించేది లేదు..

ఒక వ్యక్తి తప్పు చేస్తే ఆ వ్యక్తిని నిందించండి...

కౌన్సిల్ మొత్తాన్ని నిందిస్తే తగిన గుణపాఠం చెప్తాం..

మున్సిపల్ కౌన్సిల్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నాం

విమర్శలు చేస్తున్న వ్యక్తులంతా రాజకీయ నిరుద్యోగులే..

కౌన్సిల్ పై తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం, జులై 21, ప్రజాజ్యోతి : కొత్తగూడెం మున్సిపాలిటీ లో గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో సుమారు 214 కోట్లతో ప్రజా మౌలిక వసతులు, ప్రజా అవసరాలను మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, ప్రస్తుత శాసనసభ్యులు శాసనసభ్యులు ఎన్నికైన ఆరు నెలల్లోనే 124 కోట్లతో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం 400 కోట్ల పైచిలుకు ధనంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం అభివృద్ధి కాదా అని అన్నారు. .సొంత ప్రయోజనాల కోసం ఒక వ్యక్తిని



కూనమనేని సాంబశివరావు ల సహకారం తో అభివృద్ధి జరిగితే అది అభివృద్ధి కాదా! అని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రశ్నించారు .
ఆదివారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో 36 వార్డుల్లో స్వచ్ఛ వాహనాలు, ట్రాక్టర్స్ , జెసిపి, డ్రైన్ క్లీనింగ్ మిషన్ జెసిపిలు తదితర శానిటేషన్ వాహనాలతో స్వచ్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దితేనే కొత్తగూడెం మున్సిపాలిటీ కి స్వచ్ తెలంగాణ అవార్డు వచ్చిందని ఇది అభివృద్ధి కాదా అని ఆమె విమర్శకులను ప్రశ్నించారు. గూడు, నీడలేని పేదలకు ఇంటి స్థలాలు డబల్ బెడ్ రూములు మంజూరు చేపిస్తే కండ్లు ఉండి కూడా చూడలేని కబోదుల్లాగా మీరు విమర్శలు చేస్తున్నారని ఇది వారి అవివేకానికే నిదర్శనమని ఆమె ఘాటుగా విమర్శించారు. స్థానిక ,ఒక వ్యవస్థను విమర్శిస్తే సూర్యుడు మీద ఉమ్మేస్తే అది వారి మీదనే పడుతుందని వారు అన్నారు. వీటిలో అవినీతి జరిగితే ఏ వ్యక్తి తప్పు చేశారో ఆ వ్యక్తిపై విమర్శ చేయండి అంతేతప్ప 36 మంది కౌన్సిల్ సభ్యులను విమర్శిస్తే కౌన్సిల్ తగిన గుణపాఠం చెప్తుందని ఆమె హెచ్చరించారు. మీకు ప్రజా ప్రతినిధులు కావాలని ఆకాంక్ష ఉంటే ప్రజాక్షేత్రంలో గెలవండి .ప్రజా సమస్యలపై పోరాడుదాం రండి అంతేతప్ప రాజకీయ నిరుద్యోగతతో ప్రజాక్షేత్రంలో గెలిచిన ప్రజాప్రతినిధుల్ని విమర్శిస్తే ఎవరేంటో ప్రజలకు తెలపాల్సి వస్తుందని ఆమె సోషల్ మీడియా ద్వారా విమర్శలు చేస్తున్న వారిని ఘాటుగా హెచ్చరించారు. కౌన్సిల్ మొత్తం పై నిందారోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కౌన్సిల్ సభ్యులు ముక్తకంఠంతో హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో 20 మంది కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి

43 అడుగులకు చేరుకున్న నీటిమట్టం

మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు

గంటగంటకి పెరుగుతున్న గోదావరి వరద ఉధృతి

లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు

భద్రాచలం, జూలై 21, ప్రజాజ్యోతి
అల్పపీడన ప్రభావం వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వంతెన వద్ద గోదావరి నీటిమట్టం ఇప్పటికే 43 అడుగులకు చేరుకుంది. మరో మూడు అడుగులు పెరిగితే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే ప్రమాదం గోదావరిలోకి పంపు చేయడానికి స్లూయిజుల వద్ద మోటార్లను ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షిస్తున్నారు. జలాశయాలు వాగులు వంకల వద్దకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్ళకూడదని జిల్లా ఎస్పీ ముందస్తుగా సూచించారు. ప్రతి గంటకు వరద తీవ్రత పెరుగుతుండడంతో కలెక్టర్ అన్ని శాఖల అధికారులను అప్రమత్తం





ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గం లోని అనేక గ్రామాలలో వాగులు పొంగి రహదారుల పైకి ప్రవహిస్తున్నందున పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నియోజకవర్గ పరిధిలోని దుమ్ముగూడెం, చర్ల మండలాలలో కొన్ని గ్రామాలలో ఇప్పటికే జనజీవనం స్తంభించిపోయింది. భద్రాచలం పట్టణంలో వరద నీరు చేసి సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ప్రమాదం ఏర్పడిన హెల్ప్ లైన్ సెంటర్ కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా ఎటువంటి నష్టం కలగకుండా రానున్న ప్రమాదాన్ని అంచనా వేస్తూ, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం నిమగ్నమైంది.

## కుల గణన పై ప్రకటనలు కాదు...తక్షణమే అమలు చేయాలి

ఆగస్టు 18న సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సదస్సును జయప్రదం చెయ్యండి.

ఖమ్మం జూలై 21 ప్రజాజ్యోతి.
ఖానాపురం హవేలి పోడకంటి రాంబాబు అధ్యక్షతన కులగనన తక్షణమే జరపాలని ఆగస్టు 18న జరిగే సదస్సును జయప్రదం చేయాలని పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆఫీసులో సన్నాక సమావేశం నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు పొడకంటి రాంబాబు మాట్లాడుతూ ఆగస్టు 18న సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కులగనన , బీసీల



రిజర్వేషన్ , భూ సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ చంద్రకుమార్ , ప్రపంచ మేధావి సామాజిక విశ్లేషకులు కంచె ఐలయ్య , బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నల్ల సూర్యప్రకాష్, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వతాలు , బి ఎల్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ , తదిర ప్రముఖులు హాజరు కానున్నారు . ఈ సదస్సును జయప్రదం చేయవలసిన బాధ్యత దళిత బహుజన కులాల పై ఉంది అని అందరు సహకరించాలి అని అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక విశ్లేషకులు సుంకర శ్రీను మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో బీసీలకు ఎంతో అన్యాయం జరుగుతుందని పాలకపక్షాలు మొసలి కన్నీరు మాత్రమే కారుస్తూ బీసీలను మభ్యపెడుతున్నాయని వీటన్నిటికీ కారణం బీసీలలో ఐక్యత లేకపోవడం అని అందుకే బీసీలను ఐక్యం చేసే దిశగా మరెన్నో సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు . బీసీ సమాజం ఈ సదస్సును జయప్రదం చేయాలని అన్నారు . తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ భారీ మలుసూర్ మాట్లాడుతూ కులగణ న తక్షణమే జరగాలని రాష్ట్రవ్యాప్తంగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తీసుకున్న ఈ సదస్సులను తెలంగాణ యాదవ మహాసభ మద్దతు ఉంటుందని . ఖమ్మం పట్టణంలో జరిగే ఈ సదస్సును మరింత బాధ్యత తీసుకొని జయప్రదం చేస్తామని అన్నారు. అదే సందర్భంలో బహుజన కులాలు ఐక్యమై బహుజన రాజ్య దిశగా ప్రయాణించాలి అని అన్నారు . పాలేరు కంటెస్టింగ్ ఎమ్మెల్యే అల్లిక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బహుజన కులాలు బహుజన న్యాయకత్వం కోసం ఎదురుచూస్తున్నాయని అందుకు బహుజన నాయకులంగా మనం ఆ లక్ష్యంతో పని చేయాలని అప్పుడు మాత్రమే మన జాతులు విముక్తి జరుగుతుందని అన్నారు . నంగారా బేరి రాష్ట్ర అధ్యక్షులు బద్రునాయక్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీలను ఐక్యం కాకుండా ఈ అగ్రకుల రాజకీయ పార్టీలు మన్ని తెలివిగా విడదీసి రాజ్యాన్ని అనుభవిస్తున్నారు . కనుక మనం ఐక్యమత్యంగా ఉండాల్సిన సందర్భం ఉంది . మనం ఐక్యమైతేనే బహుజన కులాలు ఐక్యమయితాయని అన్నారు . ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన బాధ్యత ఎస్సీ ఎస్టీ బీసీలపై ఉందని అన్నారు . ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగనబోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ కుల గణన జరగనీయకుండా ఆ పాలక పార్టీలే కోర్టులను ఆశ్రయిస్తాయని మేము మార్గదర్శిగానే ఉన్నాము కానీ కొందరు కోర్టుకు వెళ్లారని మరిన్ని నమ్మబలికిస్తారు . అందుకు మనం ఉద్యమ కార్యచరణ ద్వారానే కులగనున సాధించుకుంటామని అన్నారు . వడ్డెర హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులుసోమరాజు మాట్లాడుతూ కుల గణన జరిగితే ఎస్సీ ఎస్టీ బీసీల్లో ఉన్న వైరుధ్యం తెగిపోతుందని . తద్వారా ఐక్యమై రాజ్యాధికారం వైపు ప్రయాణించవచ్చని అన్నారు . పెళ్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం వేదికగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వినపడేలా ఈ సదస్సును జయప్రదం చేయాలని అన్నారు%ఎ%. కండస్టింగ్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయమే బహుజన రాజ్యాధికారమని అతని జయంతి ఉత్సవం నిర్వహించడం సంతోషకరమని అన్నారు . ఈ కార్యక్రమంలో ధారా వెంకయ్య , దామాల వెంకటేశ్వర్లు , రాజు , ప్రభాకర్ ఆచారి , బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ , తదిరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

కారేపల్లి,జూలై21, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ బిక్యా తండా గ్రామంలో కొలువై ఉన్న సాయిబాబా ఆలయంలో ఆదివారం ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయిబాబా విగ్రహానికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక హారతి, ధూపాలు సమర్పించారు. సింగరేణి గ్రామానికి చెందిన గణిత నారాయణ లక్ష్మీ ప్రసన్న దంపతులు సాయిబాబా విగ్రహ అభిషేక



కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకంగా గురు పౌర్ణమి పురస్కరించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో గణితి నారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులందరి సహకారంతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తలారి చంద్ర ప్రకాష్, జడల వెంకటేశ్వర్లు, సూర్యదేవర వెంకటేశ్వర్లు, యర్రచక్రపాణి, సాయిరాం, తురక నారాయణ, ఓం బాబ్, బానోత్ హరి, అజ్మీర్ సురేష్, వాంకుడో తిమోతిలాల్, శివ, చందర్, రాంకి, నాగేష్, కృష్ణ, కిరణ్, శివ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డోజర్ ఢీ:యువకుడి మృతి

ముదిగొండ జూలై21(ప్రజా జ్యోతి) ట్రాక్టర్ డోజర్ వేగంగా వచ్చు ఓయువకుడ్ని ఢీ కొట్టగా,తీవ్రగాయాలై మృతి చెందిన సంఘటన మండలపరిధిలో వనంవారికిష్టాపురం గ్రామ సమీపాన ఆదివారం జరిగింది.పోలీసుల కథనం ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన నారపొంగు సింహాద్రి (20) అనే యువకుడు ఖమ్మం నుండి తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా వనంవారికిష్టాపురం



సమీపాన అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డోజర్ ను డ్రైవర్ పణితి ప్రేమ్ కుమార్ నిర్లక్ష్యంతో,వేగంగా రోడ్డు మీదకు వచ్చి సింహాద్రి పల్సర్ బండిని ఢీకొట్టగా బండి మీద నుంచి రోడ్డుపై పడటంతో సింహాద్రికి తలకు తీవ్రగాయాలు కాగా స్థానికులు చికిత్స కోసం ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా సింహాద్రి ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు.మృతుడు సింహాద్రి అన్నయ్య వాసు ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గజ్జెల నరేష్ తెలిపారు.

## జగన్నాధపురం లో ఘోర రోడ్డు ప్రమాదం...

ఆటోని ఢీ కొట్టిన కారు.

ముగ్గురు వ్యక్తులు దుర్మరణం...

మృతులు ముగ్గురు కన్నెవీడు వాసులే

చింతకాని జులై 21(ప్రభ న్యూస్ ) ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన ఘటన మండలంలో చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా ఒక మహిళకు రెండు కాళ్ళు ఇరిగి మరో మహిళకు ఒక కాలు ఒక చెయ్యి విరగగా మరొకరు పరిస్థితి విషమంగా ఉన్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చనిపోయిన మృతులు కృష్ణాజిల్లా వత్సవాయి మండలం కన్నెవీడు గ్రామానికి చెందినవారన్నారు వీళ్లు ఖమ్మం నుండి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని వైరా సీఐ సాగర్ తెలిపారు. కరిసే సుజాత అనే మహిళకు ఇటీవల నాలుగు రోజుల క్రితం ఆరోగ్యం





బాగోలేనందున ఖమ్మం సాయి మారుతి హాస్పిటల్లో అడ్మిట్ అయి ఆపరేషన్ చేపించుకున్నది. ఆమెను చూసేందుకు ఆమె బంధువులు వచ్చారన్నారు. హాస్పిటల్ కి వెళ్లి ఆమెని ఆదివారం డిశ్చార్జ్ చేయడంతో ఇల్లందు కు చెందిన ఎస్కే పాషా అనే అతని ఆటోని కిరాయి మాట్లాడుకొని కన్నె వీడికి బయలుదేరారు. ఖమ్మం నుండి జగన్నాధపురం గ్రామ సమీపంలో రాగానే విజయవాడ నుండి ఖమ్మం వెళు _న్న%ం04ంన%9979 నెంబర్ గల కారు అతివేగంతో వచ్చి ఆటోను ఢీకొట్టడంతో ఆటో పల్టీ కొట్టి అక్కడికక్కడే ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందారని తెలిపారు. మృతి చెందిన వారిలో చెరుకుపల్లి రాంబాబు(55) చెరుకుపల్లి హైమావతి,(50) కరిసే వెంకటరత్నం(58) మృతి చెందారు. కరిసే సుజాత అనే మహిళకు రెండు కాళ్లు విరిగాయి, మరో మహిళా చావాలా శాంతమ్మకు ఒక కాలు ఒక చెయ్యి విరిగిపోయాయి, ఆటో డ్రైవర్ పాషాకు కాలు విరిగినట్లు తెలిపారు. ఆటోలో డ్రైవర్ ఎస్ కే పాషా తో పాటు ఆరుగురు వ్యక్తులు ఉన్నట్లు వైరా సీఐ సాగర్ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఆయన తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల నాగుల్ మీరా, సిబ్బంది లక్ష్మణరావు, గుంటి శ్రీను, సురేష్ ,వేణు బాధితులను ఆసుపత్రికి తరలించారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 21(ప్రజా జ్యోతి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ సుభాష్ నగర్,




మహాదేవపురం, ఐడీపీఎల్ లోని శ్రీ సాయిబాబా ఆలయాలలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు.

## ఆగస్టులో ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

చాలా మంది ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించే సాహసం చేయలేరు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ ఇందిరమ్మ ఇల్లపై ఆశలు మొదలయ్యాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఈ పథకం కింద దశల వారీగా రూ. 5 లక్షలు లబ్దిదారులకు అందిస్తామని తెలిపారు. దీంతో ఇప్పుడు ప్రతి గ్రామంలో కొన్ని డజన్ల కుటుంబాలు ఈ పథకం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లపై కీలక ప్రకటన చేశారు. ఆగస్టులో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రజలకు అందిస్తామని



స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు తప్పకుండా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మువ్వా విజయబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. రైతు నుంచి వచ్చిన నాయకుడు విజయబాబు అని, ఆయన తన పదవికి కచ్చితంగా న్యాయం చేస్తాడనే నమ్మకం తనకు ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు సాగు నీరు అందించడంలో నీటి పారుదల అభివృద్ధి సంస్థకు రాష్ట్ర సీఎంతోపాటు ఖమ్మం జిల్లా మంత్రులం అండగా ఉంటామని చెప్పారు.రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో వర్ద పరిస్థితిని ఆయన ఆదివారం సాయంత్రం సమీక్షించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా రెస్క్యూ టీమ్‌లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను వినియోగించాలని అధికారులకు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

## చిన్నారుల వినూత్న నిరసన

మొదటిపేజీ తరువాయి..

వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఈ ఘటనపై ఫిర్యాదు చేసినా.. మున్సిపల్ అధికారులలో చలనం లేదు. గత రెండు సంవత్సరాలుగా ఈ విషయమై పోరాడుతూనే ఉన్నా.. ఎస్సీఎల్ కాలనీలో మార్పులు జరిగాయి తప్ప ప్రయోజనం లేదు. పిల్లల్ని వీధి కుక్కలు పీక్కొని తినే పరిస్థితి వస్తుంది అని కాలనీ వాసులు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. బయట జరిగిన సంఘటన మన దగ్గర జరగదని



అనుకోకూడదు. పిల్లలు ఎవరైనా పిల్లలే.. మన కళ్ళ ముందు మరొక సంఘటన జరగకముందే మేల్కొందాం అని భావించి బాధ్యత గల తల్లిదండ్రులుగా ఈ కార్యక్రమం తమ ఒక్కరి కోసం కాదు అందరికోసం.. వీధి కుక్కల నుండి కాపాడండి అంటూ తల్లిదండ్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అంకుల్, కమిషనర్ అంకుల్, స్థానిక ఎమ్మెల్యే వివేక్ అంకుల్ అంటూ చిన్నారులు ప్లేకార్డులు చేతబూని స్టేషన్ కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన పోలీసులు.. సంబంధిత అధికారులను సంప్రదించి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మరోవైపు.. రాష్ట్రంలో కూడా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గత బుధవారం హుజురాబాద్ లో దాదాపు 29 మందిపై దాడిచేసి కరిచాయి. వారందరికీ తీవ్ర గాయాలయ్యాయి. హుజురాబాద్ అనే కాదు హైదరబాద్ సహా అనేక ప్రదేశాలలో కుక్కలు విరుచుకుపడుతున్నాయి. ఇటీవల ఘట్కేసర్ ప్రాంతంలో కూడా ఓ కుక్క 14 ఏళ్ల బాలుడిని వెంటాడింది. సంగారెడ్డిలో కూడా ఆరేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఇదిలా ఉంటే.. వీధి కుక్కల దాడులపై హైకోర్టు సీరియస్ అయ్యింది. కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు.. పరిష్కార మార్గాలను హైకోర్టు అన్వేషించాలని సూచింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది.

## హైదరాబాద్‌లో తీవ్ర విషాదం

### విద్యుత్ షాక్‌తో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

హైదరాబాద్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన సనత్ నగర్ జెక్ కాలనీలోని ఆకృతి రెసిడెన్సీ అపార్ట్మెంట్ రెండవ అంతస్తులో చోటు చేసుకుంది. 204 ఫ్లాట్ లో విద్యుదాఘాతంతో ముగ్గురు కుటుంబ సభ్యులు మృతి చెందారు. ఇంట్లోని బాత్రూంలో పడి ఉన్న మృతదేహాలను సాయంత్రం కాలనీవాసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే.. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# దుర్వాసనతో తల్లడిల్లుతున్న దోర్నాల్ పరిసర ప్రాంత ప్రజలు

- దాన కంపెనీ పేరుతో అనుమతులు తీసుకొని కుళ్ళిన కళేబరాల నుండి కల్తీ ఆయిల్ తయారు,
- ప్రశ్నించిన గ్రామ యువకులపై అక్రమ కేసుల బెదిరింపులు.
- మండల,జిల్లా అధికారులు స్పందించి ప్రజలకు మేలు చేయాలని విన్నపాలు.
- ప్రజల ప్రాణాలు అంటే మండల,జిల్లా అధికారులకు లెక్క లేదా.....?
- రాజకీయ అండదండలతోనే నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు.
- వెంటనే కంపెనీ అనుమతులు రద్దు చేయాలి,
- చుట్టూ ప్రకాల గ్రామాల ప్రజలు ఆందోళన,

ధారూర్ జులై 21 (ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని దోర్నాల్ గ్రామ శివారులో దాదాపు పది సంవత్సరాల క్రితం "మరియా ఫీడ్" దాన కంపెనీ పేరుతో ఓ కంపెనీ తప్పుడు అనుమతులు తీసుకొని వెలసింది చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంపెనీతో ఈ ప్రాంతానికి ఉపయోగకంగా ఉంటుందేమో ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయేమోనని అందరూ అనుకున్నారు,తీరా చూస్తే రోజులు గడిచే కొద్దీ కంపెనీలో నుండి దుర్వాసన,ఈగలు తదితర ప్రాణాంతకమైన క్రిమి కీటకాలతో దోర్నాల్,దోర్నాల్ తాండ,అంపల్లి,నాగారం, రాస్నం గ్రామాల ఇళ్లలో ప్రజల ప్రాణాలకు ముప్పుగా కుప్పలు తెప్పలుగా సంచరిస్తున్నాయి, దీన్ని తట్టుకోలేక దోర్నాల గ్రామానికి చెందిన పెద్దలు యువకులు రైతులు ఈ సమస్యపై ప్రశ్నించగా ఆ కంపెనీలో పని



చేస్తున్నటువంటి ఖాదర్ అనే వ్యక్తి ధారూర్ పోలీస్ స్టేషన్ లో యువకులు తమ కంపెనీలోకి చొరబడి కొన్ని పరికరాలు సిసి కెమెరాలు ధ్వంసం చేశారని తప్పుడు ఫిర్యాదు చేశారని,మా పై దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని ఆదివారం నాడు దోర్నాల యువకులు, ధరూర్ పోలీస్ స్టేషన్ కి చేరుకొని వారి సమస్యలను విన్నపించుకున్నారు,ఎన్నిసార్లు ఈ సమస్యపై పోరాడుతున్న, కెమికల్ కంపెనీ యాజమాన్యం సంబంధిత అధికారులకు ముడుపులు అందించడంతో అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి వెళ్లిపోవడం జరుగుతుందని,చుట్టుపక్కల ఉన్న పొలాల్లో వ్యవసాయం చేసుకోలేకపోతున్నామని అనేక పత్రికలలో అనేక కథనాలు వేలువడిన ఆ కెమికల్ కంపెనీ వారు మాత్రం యధావిధిగా ప్రాణాలకు హానికరమైన దుర్వాసనను విడుదల చేస్తూనే ఉన్నారని, తక్షణమే కంపెనీని సీజ్ చేసి చుట్టు పక్కల గ్రామాల ప్రజలను కాపాడాలని మండల జిల్లా స్థాయి అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి ప్రజలు న్యాయం చేయాలని ప్రజలు యువకులు కోరారు.అదే కంపెనీలో మేనేజర్ గా పని చేస్తున్న ఖాదర్ యువకులపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదులు చేస్తున్నారని వారు ఆరోపించారు.మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకొని కంపెనీ అనుమతులు రద్దు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు యువకులు కోరుతున్నారు.కంపెనీ వద్దకు వచ్చి ధర్నాలు చేస్తే చంపేస్తాం అని



బెదిరిస్తున్నారని యువకులు ఆరోపిస్తున్నారు. దాన కంపెనీ పేరుతో అనుమతులు తీసుకొని కుళ్ళిన కళేబరాల నుండి కల్తీ ఆయిల్ తయారు చేస్తున్నారని ఆరోపించారు.



# స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

### – చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### – బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా అంతంగారి నర్సింగ్ రావు

మొయినాబాద్: జులై 21 (ప్రజా జ్యోతి)
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే భాధ్యత మన అం దరిపై ఉ దని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. తనను భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించినందుకు తాను కూడా ప్రత్యేక శ్రద్ధతో గ్రామాల్లో ప్రచారం చేస్తానని హామీనిచ్చారు. శనివారం రాత్రి మండల పరిధిలోని హిమాయత్ నగర్లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీమోర్చా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కొండా విశ్వేశ్వరరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయడంతోనే తాను ఎంపీగా భారీ మెజార్టీతో గెలవగలిగానన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామస్థాయిలో భాజాపాను మరింత బలోపేతం చేయాలని కోరారు. వార్డు, పంచాయతీ, మున్సిపాలిటీల్లో కనీసం 50 శాతం సీట్లను గెలుపొందడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులకు సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే భాధ్యత మన అందరిపై ఉ దని చెప్పారు. ముఖ్యంగా తనపై ఎక్కువగా ఉందని చెప్పారు. వారి గెలుపు కోసం గ్రామాల్లో ప్రచారం చేస్తానని చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభించేందుకు అదికారులపై ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు.

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా అంతంగారి నర్సింగ్ రావు...

శనివారం రాత్రి హిమాయత్ నగర్ చౌరస్తాలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా అభివృద్ధి, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు చర్చించారు. అనంతరం మండల పరిధిలోని అజీజ్ నగర్ గ్రామానికి చెందిన అంతంగారి నర్సింగ్ రావును బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా ఏన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి నియమాక



పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ తనపై నమ్మంతో జిల్లా స్థాయి భాద్యతలు అప్పజెప్పిన పార్టీ పెద్దలకు ధన్యవాదములన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, సన్వెల్లి ప్రభాకర్రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, కిసాన్ మోర్చ జిల్లా నాయకులు మోర నర్సింహ్మారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్న జో బైడెన్

మొదటిపేజీ తరువాయి..

బహిరంగంగా చెప్పారు. జూన్ లో జరిగిన డిబేట్ కార్యక్రమంలో బైడెన్ తన ప్రత్యర్థి ట్రంప్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక మౌనంగా నిలబడిపోయారు. అప్పటి నుంచి ఆయనకు ఆరోగ్య సమస్యలున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. నాలుగు రోజుల క్రితం బైడెన్ కు కొవిడ్–19 పాజిటివ్ అని తేలడంతో ఆయన ఐసోలేషన్ లో ఉన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా.. 'దేవుడే దిగి వచ్చినా' తాను ఎన్నికల పోటీ నుంచి తప్పుకోనని ఇంతకాలం గంభీరంగా చెప్పిన బైడెన్ ఇప్పుడు ఒక్కసారిగా తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు ట్వీట్ చేశారు. "ఇకపై తన దృష్టి మొత్తం తన పదవికాలంలో అధ్యక్షుడ బాధ్యతలను నిర్వర్తించడంపై



కేంద్రీకరిస్తానని.. అమెరికన్లు సైనికులు లాంటి వారని.. ఈ సైన్యానికి ఒక సేనాపతి పనిచేస్తానని బైడెన్ తన ట్వీట్ లో రాశారు. అమెరికా దేశానికి ప్రెసిడెంట్ గా పని చేసినందుకు గర్వపడుతున్నానని బైడెన్ వ్యాఖ్యానించారు. జనవరి 2025 వరకు అధ్యక్షపదవిలో కొనసాగే బైడెన్.. ఈ వారంలో ప్రజలనుద్దేశించి ప్రసంగం చేయనున్నట్లు తెలిపారు. అయితే బైడెన్ తన స్థానంలో డెమొక్రాట్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ కమలా హ్యారిస్ పేరుని ప్రస్తావించారు. కమలా హ్యారిస్‌కు తన పూర్తిమద్దతు తెలియ జేస్తూ.. డెమొక్రాట్స్ పార్టీ నాయకులందరూ కలిసి ట్రంప్ ని ఎన్నికల్లో ఓడించాలని బైడెన్ పిలుపునిచ్చారు. కమలా హ్యారిస్ ని ఒకవేళ డెమొక్రాట్స్ పార్టీ అధికారికంగా అధ్యక్ష అభ్యర్థిగా ప్రకటిస్తే.. అమెరికా ఎన్నికల్లో పోటీ చేసిన భారత మూలాలు గల నల్లజాతి మహిళగా ఆమె చరిత్ర సృష్టిస్తారు. బైడెన్ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్న విషయం తెలియగానే ఆయన ప్రత్యర్థి.. రిపబ్లికన్ క్యాండిడేట్ డొనాల్డ్ ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఒకవేళ కమలా హ్యారిస్ తనకు పోటీగా నిలబడితే.. ఆమెను ఎన్నికల్లో ఓడించడం పెద్ద కష్టం కాదని.. అమె కంటే బైడెన్ బెటర్ అని ట్రంప్ అన్నారు.

## ఘనంగా సికింద్రాబాద్ మహాకాళి అమ్మవారి బోనాలు

మొదటిపేజీ తరువాయి..

దర్శించుకొనేందుకు ప్రముఖులు భారీగా హాజరవుతున్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసిన సీఎం మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ పండితులు సీఎంకు వేదమంత్రోచ్ఛరణల నడుమ దీవించి.. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పండితులు ఉజ్జయిని మహాకాళి అమ్మవారి శేష వస్త్రంను సీఎంకు అందించారు. సీఎం రాకతో అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టు వస్త్రాలతో పాటు అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. బోనాల జాతర సందర్భంగా బీజేపీ ఎంపీ లక్ష్మణ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. మరోవైపు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బంగారు బోనంతో ఆలయంకు చేరుకున్నారు. బంగారు బోనంతో అమ్మవారి ఆలయంకు చేరుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కిషన్ రెడ్డి.. బంగారు బోనం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ%ూ% 'మన రాష్ట్రంలో కొన్ని వందల సంవత్సరాల నుండి బోనాల పండుగ సంప్రదాయం ఉంది. దేశంలో ఎక్కడా లేని బోనాల పండగ మనకు మాత్రమే ప్రత్యేకం. సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాలు మరీ ప్రత్యేకం. అన్ని వర్గాల ప్రజలు కూడా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా' అని అన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని హైదరాబాద్ ఇన్‌ఛార్జ్, మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. ఆయనతో పాటు ఏఐసీసీ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, యూఎస్ కన్సులేట్ జనరల్ జెన్నిఫర్ ఎ లార్సన్ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న పొన్నం ప్రభాకర్.. మొదటి బోనం సమర్పించారు. అనంతరం ఉజ్జయిని మహాకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%ూ% 'అమ్మవారి దయవల్ల వర్షాలు సమృద్ధిగా పడి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి. బోనాల జాతరకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశాం. వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు హైదరాబాద్ నగర ప్రజలు వారికి ఆతిథ్యం ఇచ్చి.. అమ్మవారి దర్శనం కలిగేలా చూడాలి. ప్రజల సహకారంతోనే జాతర విజయవంతం అవుతుంది. హైదరాబాద్ నగరంలో జరిగే బోనాల జాతరను విజయవంతంగా నిర్వహిస్తాం' అని అన్నారు.



## రాష్ట్రానికి బాల్ బేవరేజ్ ప్యాకేజింగ్ యూనిట్

మొదటిపేజీ తరువాయి..

యూనిట్‌ను ఏర్పాటు చేయనుందన్నారు. ఈ యూనిట్ అందుబాటులోకి వస్తే 500 మందికి ఉపాధి లభిస్తుందని ఆదివారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం 'బాల్ ఇండియా' కంపెనీ ప్రతినిధి గణేశన్‌తో సచివాలయంలో భేటీ అయ్యామని పేర్కొన్నారు. తెలంగాణలోనూ టిన్నుల బీర్ వినియోగానికి ఎక్సైజ్ పాలసీలో మార్పులు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో చర్చిస్తామన్నారు. 500మిల్లీ లీటర్ల పరిమాణంలోని బీర్లను అల్యూమినియం టిన్నుల్లో ప్యాకింగ్ చేయడం వలన ఎక్సైజ్ డ్యూటీ తగ్గుతుందని, తద్వారా ప్రభుత్వానికి ఏటా రూ. 285కోట్ల అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో రూ.1000 కోట్లతో ఏర్పాటయ్యే కోకాకోలా కోక్ ప్యాకింగ్(బాటిలింగ్) యూనిట్‌కు 'బాల్ ప్యాకేజింగ్ యూనిట్' సంస్థ అల్యూమినియం టిన్నులను సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు. లద్నాపూర్ ఓపెన్ కాస్ట్‌మైన్ కోసం సింగరేణి సేకరించిన భూమిలో ఇళ్లు నిర్మించుకున్న 280 మందికి పరిహారం చెల్లింపు విషయమై లబ్ధిదారులతో చర్చలు జరపాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మంథని నియోజకవర్గం లద్నాపూర్‌లో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ మైన్ కోసం 2012లో సేకరించిన భూమికి సంబంధించి నిర్వాసితులుగా చెబుతున్న 280 మందికి ఆర్అండ్ఆర్ చెల్లింపులో చట్టపరమైన అడ్డంకులున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారందరితో మాట్లాడి మానవతా దృక్పథంతో పరిహారం అందించి సమస్య పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

## ఢిల్లీ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి..

మొదటిపేజీ తరువాయి..

డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్‌తో ఉత్తమ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు భేటీ అయిన సంగతి తెలిసిందే. సోమవారం రోజున మరోసారి డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి వారితో చర్చించారు. అయితే శనివారం రోజున డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్‌తో జరిగిన సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై సుదీర్ఘ చర్చ జరిగింది. బీఆర్ఎస్ హయాంలో కమీషన్లు ఎక్కువగా వస్తాయని ప్రభుత్వ నిధులు అధికంగా ఖర్చు చేశారంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిన్న ఢిల్లీలో ఆరోపణలు చేశారు. దీనిపై మంత్రి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన జలవనరుల మంత్రిత్వ శాఖ సలహాదారుడు వెదిరే శ్రీరామ్ కమిషన్‌కు అఫిడవిట్ ఇచ్చారు. అయితే సోమవారం జరిగే సమావేశంలో ఎలాంటి అంశాలు చర్చించాలి, ఏపీ అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లాలనే అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి ఉత్తమ్, నీటిపారుదల శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించినట్లు తెలుస్తోంది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967